కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 25, జులై 2024 16 పేజీలు

# వస్త్ర పరిశ్రమను రక్షించండి

**మూడవ రోజుకు చేరిన రిలే దీక్షలు**

**సెస్ కార్యాలయం ఎదుట ధర్నా**

**నేడు సిరిసిల్ల పట్టణ బంద్‌కు పిలుపు**

**నేతన్నల ఉపాధి కోసం ఉధృతం చేస్తున్న ఆందోళన**

**బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**

2 లో..

**పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్**



సిరిసిల్ల బ్యూరో, జూలై 24, ప్రభాతవార్త : నేతన్నల ఉపాధి, వస్త్ర పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న వారిని ఆదుకోవాలంటూ చేపట్టిన ఆందోళన రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతుంది. ఆందోళనలో భాగంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరహారదీక్షలు బుధవారానికి మూడవ రోజుకు చేరుకున్నాయి. గత కొన్ని నెలలుగా నేత కార్మికులు, వస్త్ర పరిశ్రమపై ఆదారపడి ఉన్న వారికి ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. చేసేందుకు పనిలేక పలువురు నేతన్నలు ఆత్మహత్యల బారీన పడుతున్నారు. ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుని కార్మిక కుటుంబాలు పనిలేక పస్తులుండే పరిస్థితులు దాపురించాయి.












# వస్త్ర పరిశ్రమను రక్షించండి





మొదటి పేజీ తరువాయి...

దీంతో వస్త్ర పరిశ్రమకు సంబందించిన యజమానులు, కార్మిక సంఘాలు జేపిసిగా ఏర్పడి పోరాటం ఉధృతం చేస్తున్నాయి. రిలే నిరహారదీక్షలతో పాటు రాస్తారోకో, దర్నాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే అధికంగా ప్రభుత్వ ఆర్డర్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికి ఆచరణలో అమలు చేయడం లేదని కార్మిక సంఘాల నాయకులు ధ్వజమెత్తుతున్నారు. ప్రభుత్వ ఆర్డర్లతో పాటు విద్యుత్ సబ్సిడి, యారన్ సబ్సిడి తదితర సమస్యలను పరిష్కరించి నేతన్నలను, పరిశ్రమను కాపాడాలని డిమాండ్ చేస్తు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఆందోళనలో బాగంగా బుదవారం సెస్ ప్రధాన కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక (జేఏసి) ఆధ్వర్యంలో పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, వార్పిన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిరిమల్ల సత్యం, వైపని వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎనగందుల లింగేష్, ఆసాముల సమన్వయ కమిటీ నాయకులు స్వర్గం మల్లేశం, బీమనాతిని అంజనేయులు, చేనేత వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు మేర్గు సత్యనారాయణ, పాలిస్టర్ అసోసియేషన్ సభ్యులు ఇమిడిశెట్టి సత్యనారాయణ, కాటన్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘం నాయకుడు మేర్గు ప్రభాకర్‌లు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం సిరిసిల్ల పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు వెల్లడించారు. ఈ బంద్‌కు పట్టణంలోని ప్రజలు, టీస్టాల్, టిఫిన్ సెంటర్‌లు, దుకాణదారులు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ ఏడు నెలల నుంచి వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికే పది మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉండడంతో సిరిసిల్ల పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ దీక్షలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్‌లు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు బాస్కర్, గోవిందు రవి, దూడం శంకర్, మండల సత్యం, చేరాల అశోక్, బూర శ్రీనివాస్, అంకారపు రవి, మండల బాలరాజు, పిస్క మధు, ఏనుగుల ఎల్లయ్య, ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రుని చదువుకు తిప్పలు

**ఎవరైనా దాతలు సహాయపడాలని వేడుకుంటున్నా అతని స్నేహితులు**



**బీర్‌పూర్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన జాడి రాజయ్య లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు జాడి నాగరాజు చిన్నప్పటి నుండే చదువులో చురుకుగా ఉండేవాడు. పదవ తరగతి వరకు తుంగూర్ హైస్కూల్లో చదివాడు. ఆ తరువాత డిప్లొమా పాలిటెక్నిక్ సిరిసిల్లలో పూర్తిచేసి ఈసెట్‌లో మంచి ర్యాంక్ సాధించి జెఎన్టీయూ కొండగట్టులో సీట్ సాధించి బిటెక్ పూర్తి చేశాడు. ఆ తరువాత గేట్ ఎగ్జామ్‌లో ఆల్ ఇండియా 1900 ర్యాంక్ జూన్ నెలలో సాధించి వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో ఐఐటీ ఖరగ్పూర్‌లో సీట్ సాధించాడు. కానీ పరిస్థితులు ప్రభావం వలన అతను ఖరగ్పూర్‌లో ఐఐటీ చదవడానికి కాలేజీలో ఉచిత హాస్టల్ వసతి ఉన్నప్పటికీ ఇంజనీరింగ్ చదవడానికి కాలేజికి ప్రతి సంవత్సరం 60 వేల వరకు కొంత ఫీజు కట్టవలసి ఉంటుంది కానీ ఇంజనీరింగ్ విద్య అభ్యసించడానికి ల్యాప్‌టాప్ పరికరం అవసరం కాగా పరిస్థితుల ప్రభావం వలన ల్యాప్‌టాప్ లేక తన స్నేహితుల ల్యాప్ టాప్‌తో చదువుకుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు కాలేజి ఫీజు కట్టడానికి కూడా డబ్బులు లేకపోవడంతో తన అమ్మానాన్న అప్పుచేసి తనకు కాలేజి ఫీజులు కట్టడానికి పంపించారని ఎప్పుడైనా సెలవులు ఇచ్చినప్పుడు అందరు స్నేహితులు ఇంటికి వెళ్తే వారితో పాటు తన ఇంటికి వెళ్లలేక కనీసం ఇంటికి వెళ్దాం అనుకున్నా వెస్ట్ బెంగాల్ రాష్ట్రం ఖరగ్పూర్ నుండి ఇంటికి రావడానికి అయ్యే రవాణా ఖర్చులు కూడా లేక పూర్తిగా సెలవులలో కూడా కాలేజీలోనే ఉంటున్నట్లు తెలిపాడు. ఎవరైన దాతలు నాయకులు పెద్ద మనసు చేసుకొని తను ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి సహాయపడితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఒక మంచి ఇంజనీర్‌గా ఎదుగుతానని తెలిపారు. ఇన్నిరోజులు కష్టపడి చివరి మెట్టు వరకు వచ్చి ఇప్పుడు చదవడానికి చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది అని ఇలాంటి సరస్వతి పుత్రుని గురించి ఎవరైనా మన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, ఇంకెవరైనా రాజకీయ నాయకులు కానీ గొప్ప మనస్సున్న దాతలు దృష్టికి గాని తీసుకెళ్లి ఒక మంచి విద్యావంతునికి అండగా నిలబడాలని తన తోటి స్నేహితులు వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు పెద్ద మనస్సు చేసుకొని నాగరాజుకు సహాయ పడాలనుకుంటే నాగరాజు గురించి పూర్తి వివరాల కోసం అతని మొబైల్ నెంబర్ 9848629088లో సంప్రదించగలరు.

# నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వన మహోత్సవం కార్యక్రమం కింద మన జిల్లాలో వివిధ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద గతంలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్, అటవీ ప్రాంతాల్లో నాటిన మొక్కలను పరిశీలించి, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్టంగా పారిశుద్ధ్య నిర్వహణ అమలు చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌లు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె.రవీందర్, వైద్య అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులున్నారు.

# కోరుట్లలో డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ఎస్. మనోహర్ ఆధ్వర్యంలో ప్రమాద రహిత వారోత్సవాలను మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్‌లు భద్రత సూత్రలను తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. మేనేజర్ మాట్లాడుతూ ప్రమాద రహిత వారోత్సవాలను వారం రోజుల పాటూ నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు ప్రమాదరహిత వారోత్సవాల ప్రారంభం, రెండవ రోజు శిక్షణ డే, మూడవ రోజు మెడికల్ ఎగ్జామినేషన్ డే, నాల్గవ రోజు ప్రైవేట్ హెయిర్ బస్, డ్రైవర్డే, ఐదవ రోజు మెయింటెనెన్స్‌డే, ఆరవ రోజు ఫ్యామిలీ కౌన్సిలింగ్ డే, ఏడవ రోజు డ్రైవర్‌డే వారం రోజుల పాటూ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ వరుస ప్రమాదాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోండి

**- ఆర్‌ఎఫ్‌సిఎల్ మజ్దూర్ నాయకులు అంబటి నరేష్ డిమాండ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్‌ఎఫ్‌సిఎల్ వరుస ప్రమాదాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎఫ్‌సిఎల్ మజ్దూర్ నాయకులు అంబటి నరేష్ డిమాండ్ చేశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో బుధవారం తెల్లవారుజామున జూలు లిఫ్టర్ తెగి పడిన ప్రమాద ఘటన స్థలంలో కార్మికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఇది ముమాటికి మెకానికల్ డిజిఎం రమేష్ ఠాకూర్, సివిల్ డిజిఎం విఠల్ కుమార్, రక్షణ అధికారి విజయల ఉద్దేశ పూర్వక నిర్లక్ష్యమేనని అన్నారు. మెకానికల్ డిజిఎం రమేష్ ఠాకూర్, సివిల్ డిజిఎం విఠల్ కుమార్ లాంగ్ స్టాండింగ్ డిప్యూటేషన్ రద్దు చేసి పరిశ్రమలను కాపాడాలని, లేకపోతే మినిస్ట్రీ ఆఫ్ ఫర్టిలైజర్స్, చీఫ్ విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# మహిళా సాధికారత సదస్సు



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని మహిళాభివృద్ధి మహిళా సాధికారిక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు సంబంధించిన చట్టాల గురించి, కొత్త చట్టాల గురించి, లింగ సమానత్వం, ఆడపిల్లల రక్షణ చట్టాల గురించి, సమాజంలో మహిళలకు ఉన్న స్థానం గురించి చట్టాల గురించి మహిళలకు కల్పించిన రక్షణ చట్టాల గురించి, 498ఎ గృహహింస చట్టం గురించి, పోక్సో చట్టం వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, సీనియర్ అడ్వకేట్ బెత్తపు లక్ష్మణ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డబ్బు లక్ష్మారెడ్డి, వాణిశ్రీ, ధర్మపురి సిడిపివో నర్సింగారాణి, మల్యాల సిడిపివో వీరలక్ష్మి, జగిత్యాల సిడిపివో మహిళా సాధికారత కేంద్ర డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, మహిళా సాధికారత కేంద్రం, గౌతమి, స్వప్న, హేమశ్రీ, అంగన్వాడీ సూపర్వైజర్ వికలాంగుల శాఖ ఎఫ్ఆర్‌వో కొండయ్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ స్టాఫ్ పాల్గొన్నారు.

# గంజాయి నిందితులు అరెస్ట్

**-వివరాలు వెల్లడిస్తున్న సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**

**-200 గ్రాములు గంజాయి, గంజాయి మొక్క స్వాదీనం**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

యవత డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి అన్నారు. బుధవారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో గంజాయి నిందుతుల అరెస్టు వివరాలను సిఐ మొగిలి వెల్లడించారు. ఇల్లతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన జక్కనపల్లి వివేక్, ఇల్లంతకుంట గ్రామానికి చెందిన అంతటి వేణు, తంగళపల్లి గ్రామం చెందిన క్రాంతి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ వేణు, వివేక్



ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి తంగళపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద గంజాయి కొనుగోలు చేసి అట్టి గంజాయి తాగుత మిగిలిన గంజాయి అమ్మడానికి తంగళపల్లి మండలంలోని అంబగుడి వద్ద వస్తున్నారన్న సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులు మధ్నాహ్యం సమయంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 గ్రామల గంజాయి స్వాదీనం చేసుకొని విచారంచగా వారు తంగళపల్లిలోని క్రాంతి వద్ద కోనుగోలు చేస్తామని తెలిపారు. తంగళపల్లి ఎస్ఐ సుధకర్ సిబ్బందితో మంగళవారం మధ్యాహ్నం క్రాంతి ఇంట్లో తనిఖీ చేపట్టి అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్క స్వాదీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ముగురు నిందుతులను రిమాండ్ తరిలించడం జరిగిందని తెలిపారు. ప్రజలు అక్రమంగా గంజాయి సాగు చేసిన అమ్మిన, కోనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. గంజాయి ఎవరైన అమ్మిన కోనుగోలు చేసిన సమాచారం తెలిసిన పోలీస్ శాఖకు తెలియాజేయాలని



కొరారు. చెప్పిన వారి వివరాలు గ్యోపంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. టాస్క్‌పోర్స్ నెంబర్ 8712656392 నెంబర్‌కి సమాచారం అందించాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అక్రమ గంజాయి రవాణపై జిల్లాలో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 47 కేసులలో 121 మంది అదుపులోకి తీసుకొని 31.80 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ కె.శ్రీకాంత్ గౌడ్ బుధవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన కీసర నాగరాజుకు ముద్ర సొసైటీలో పని చేస్తున్న చిక్కుడు వానిపల్లె గ్రామానికి చెందిన కంకటి రవితో పరిచయం ఏర్పడిందని ఎస్ఐ తెలిపారు. నాగరాజుకు మంచి ఉద్యోగం ఇప్పిస్తానని రవి అతని వద్ద నాలుగు లక్షల రూపాయలు తీసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. తీరా చిన్న కోడూర్ గ్రామంలోని స్వర్ణ భారతి కో ఆపరేటీవ్ సొసైటీలో ఉద్యోగం వచ్చిందని నకిలీ అపాయింట్మెంట్ లెటర్ ఇప్పించాడని ఎస్ఐ తెలిపారు. అది నకిలీదని తెలియడంతో కంకటి రవిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువర్ సింగ్

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి,బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సాహాలతో బాణసంచా కాల్చడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కేటీఆర్ భారతదేశమే గర్వించదగ్గ విధంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి దశలో పరుగులు పెట్టించిన నాయకుడు,యువతకు ఆదర్శప్రాయంగా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి నేటి యువతకు దిక్సూచిగా నిలిచి,అంచెలంచలుగా ఎదిగిన కేటీఆర్ వెంటే మేమందరం ఉండి,కలిసి కట్టుగా పనిచేస్తామని,బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన కేటీఆర్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి,జూలపల్లి రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులతో,పెద్దాపూర్ మల్లికార్జునస్వామి ఆశీస్సులతో గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ లాల్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతకుల అనిల్,మాజీ ఎంపీటీసీ తమ్మడవేన మల్లేశంయాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెండ్ల లక్ష్మీ నరసయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పొలగాని సతీష్,పూరెళ్ళ గంగయ్య,కొత్త శ్రీధర్,నాయకులు ఎండి షాబోద్దిన్,బండి రాజిరెడ్డి,మద్దపెల్లి శ్రీనివాస్,మల్లెత్తు నర్సయ్య, ఎండి అంకూస్,బానాల కొమురయ్య, అమరగాని శ్రీను,మేర శ్రీనివాస్,ఎండి తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్ జన్మదిన వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుర్ర సూర్య గౌడ్ మాట్లాడుతూ యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ బుర్ర బాలకిషన్, గొజాగని కిషన్, బిఆర్ఎస్ పార్టీ యూత్ సోషల్ మీడియా కన్వీనర్ రాములు యాదవ్, యువ నాయకులు బుర్ర స్వామి చరణ్ గౌడ్, మహిపాల్ యాదవ్, మనోహర్ రెడ్డి, వంశీరెడ్డి, రాకేష్, ఆదర్శ్, ఈశ్వర్ తదితరులున్నారు.

## ఘనంగా జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుదవారం మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిసంవత్సరాల్లో తెలంగాణలో ఐటీ రంగంలో ముందుకు తీసుకువెళ్లి అనేక పరిశ్రమల స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ లాంటి సమర్థంతమైన నాయకుడి వారసత్వాన్ని పుణికి పంచుకున్న కేటీఆర్ అంతే సమర్థవంతంగా రాష్ట్రంలో పనిచేస్తున్నారన్నారు. 2029 లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దెకిక్కుతుందని వారి ఆశాభావం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులు అధిరోదించాలని వారి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమ నాయకులు జెట్టి దేవయ్య, కుల్లూరి రాజమల్లు,కదురు సతీష్,నిదానపురం దేవయ్య, నూనేటి కుమార్,మాదాసి చందు,మేడిదల రాజ్‌కుమార్,ఓడ్నాల శ్రీనివాస్,సారంగపాణి తాత సాయి కృష్ణ,కనుకయ్య,జాలిగం రఘు, ధర్మమూల రవి,సువర్ణ బిట్టు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు.బుధవారం గ్రామ పంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి



చెందిన షేక్ ఇర్ఫాన్ రూ.10 వేల 500 వందల,దుంపటి ప్రదీప్ రూ.13వేల 500 వందల,సిహెచ్ అంజయ్య రూ.5వేలు,మారుపాక జలజకు రూ.11 వేలు,దొంతరవేణి భవానికి రూ.11 వేల 500 వందల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతందన్నారు. సీఎం సహాయనిధి కోసం కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,నాయకులు అజీమ్,సదానందం, సత్యం,రవి,అంజి ,మహేందం ,జాన్,ప్రభాకర్,రాములు,ఆనందం తదితరులు పాల్గొన్నారు.

**మామిడిపల్లిలో..**

మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎండ్రాల లతకు సీఎం సహాయ నిధి చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైనా వైద్యసేవలంది ంచేందుకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందన్నారు. అనంతరం రూ.12 వేల 500 వందల చెక్కును అందజేశారు. ఇక్కడ శ్రీరాములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సంజీవరావు ,రాములు,నంద్యాడపు సాగర్,ప్రేమ్‌చంద్ ,లింగారెడ్డి,వేణు ,ప్రసాద్, మల్లారెడ్డి,శంకర్‌రావు,వీరయ్యలు ఉన్నారు.



## సాంబయ్యకు ఘన నివాళులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

రిటైర్ట్ ఉద్యోగి, మండల పరిషత్ అభివృద్ధి ఆకుల సంజీవ్‌రావు తం డ్రి ఆకుల సాంబయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఓదెలలో ద్వాదశ దినకర్మ నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, సాంబయ్య కుమారులు సంజీవ్‌రావు, మహేందర్, ఉపేందర్‌లను పరామర్శించారు.



# ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బట్టు సునీల్, ఫహీం, అన్వర్, జాల వినోద్, అతిక్, ఆనంద్, నాగేష్, కృష్ణ, గంగాధర్, రహంపాషా, వాసిక్, అర్బజ్, ఆమేర్, వాజిద్, శ్రీనివాస్‌రావు, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను రాయికల్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనీల్‌కుమార్ బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాంతారావు, సువర్ణ, సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, సాయికుమార్, మహేందర్, సోహెల్, జాదవ్ అశ్విని, స్పందనసాగర్‌రావు, మోర రామ్మూర్తి, ఉదయశ్రీలింగం, మల్లేష్, వేణు, నాగరాజు, సురేందర్, రత్నాకర్, మహేష్, మోషన్‌బాబా, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి : మేడిపల్లి, భీమారం మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఐకాన్ తారక రామరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, హరిచరణ్‌రావు, అజిత్‌రావు, శ్రీనివాస్, మాజీ ప్రతినిధులు సాగర్, రమేష్‌రెడ్డి, అభిలాష్, గంగారెడ్డి, మధుకర్‌రావు, ఆనందం, రాజేందర్, భూమేష్‌గౌడ్, నర్సయ్య, ప్రభాకర్, సురేందర్‌రావు, గంగాధర్, రాజురెడ్డి, గంగారెడ్డి, రాజేశం, ఘాజీపాషా, భూమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్: మండల కేంద్రంలో మాజీ మంత్రి, సిరిసిల్లా శాసన సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపినీ చేశావరు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, మాజీ ప్రజాప్రతినిధులు గంగం దేవేంద్రగంగారెడ్డి, ఎండి.రఫీ, రాజేశం, రాజు, కిరణ్, శేఖర్, జానీ, శేఖర్, వెంకటేష్, సురేష్‌లతో పాటూ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# శ్రీసరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్‌లు పూజా కార్యక్రమాన్ని ప్రారంభించి, అమ్మవారికి పూజలు చేసిన బోనాలను ఎత్తుకొని పాఠశాల నుండి బయలుదేరారు. విద్యార్థులు పోతరాజు వేషదారణలో విద్యార్థినీలు అమ్మవారి వేషదారణలో ఊరేగింపుగా పుర వీధుల గుండా నృత్య ప్రదర్శనలు చేపట్టారు. అమ్మవారికి సంబంధించిన వేషదారణలో కోలాటం, యోగుచాప్ సంబంధించిన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం కోరుట్ల పట్టణంలో మొదటిసారిగా సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులచే ప్రథమంగా తెలంగాణ సాంప్రదాయ బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉనికి చాటే మన సాంప్రదాయం ఆషాడ మాస బోనాలలో భాగంగా పోచమ్మ తల్లికి బోనాలను విద్యార్థులచే నిర్వహించడం వల్ల భవిష్యత్తులో ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థి దశ నుండే నేర్చుకోవడం, హిందూ దేవీ దేవతల గొప్పతనాన్ని తెలుసుకోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోచార్యులు గోపు వెంకటేష్, ప్రబంధకారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు అందె శివప్రసాద , కొండబత్తిని అమర్‌నాథ్, సమితి కార్యదర్శి చెట్‌పల్లి శంకర్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# 37వ సారి రక్తదానం చేసిన రాంరెడ్డి

**రాయికల్, ప్రభాతవార్త**

మండలంలోని రాజనగర్ గ్రామానికి చెందిన జిన్న చిన్నమల్లేష్ రక్తహీనతతో బాధపడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని మణికంఠ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, మల్లేష్‌కు అత్యవసరంగా ఏబీ-పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించారు. విషయం తెలిసిన మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, భారత్ కిసాన్ మోర్చ జిల్లా నాయకులు మెక్కొండ రాంరెడ్డి (37వ సారి)రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసిన మల్లేష్‌ను రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.



# వ్యాధితో బాధపడుతున్న దేవయ్యకు ఆర్థికసాయం

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన సొన్నాయిల దేవయ్య గత కొంత కాలం నుండి గొంతు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. దేవయ్య ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడం, కుటుంబ పరిస్థితులు తెలుసుకొని దుబాయిలో ఉంటున్న కొండాపూర్ గల్ఫ్ అసోసియేషన్ మిత్రులు క్రాంతి, తాలుక రమేష్, గణేష్‌లు సుమారు రూ. 4వేలను ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేసిన కొండాపూర్ గల్ఫ్ అసోసియేషన్ మిత్రులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# కోరుట్ల వార్త



# కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ అన్యాయం

**కోరుట్ల, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటయించకపోవడంపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ నాయకత్వంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. మూడవ విడత అధికారంలోకి వచ్చినా తర్వాత మొదటిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ఒక్క రూపాయి కేటాయించకపోవడంపై స్పందిస్తూ తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారని బీజేపీ ప్రభుత్వం ఇంతలా అవమానిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విభజన హామిలో భాగంగా ఐటీఐఆర్ ప్రాజెక్టలతో పాటూ మరెన్నో ప్రాజెక్టలు పొందుపరిచిందని, దీని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రమ ంత్రులు, ప్రధానమంత్రిని, సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని ప్రాజెక్టలు మంజూరీ చేయాలని, అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలిపినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సమావేశంలో కొంతం రాజం, మహిపాల్‌రెడ్డి, సంజీవ్, రాజ్‌కుమార్‌లున్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలి

**-- అజాగ్రత్తగా వ్యవహరిస్తే దొంగలను ఆహ్వానిస్తున్నట్లే....!!**

**-- మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**

**మల్యాల, ప్రభాత వార్త:**




దొంగలు దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తేనే నేరాలను అదుపులోకి తీసుకుంటామని, అంతేకాకుండా పోలీస్ శాఖ తెలుపుతున్న సూచనలను పాటించి నేరాల అదుపునకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ మధ్య జరుగుతున్న సంఘటన దృష్ట్యా మల్యాల మండలంలో అపరిచిత వ్యక్తులు అనుమానస్పందంగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇచ్చి సదరు సంఘటన విషయాన్ని చేరవేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పలువురు గంజాయి, మద్యం సేవించి ఆకతాయి వేషాలతో శాంతి భద్రతకు విఘాతం కల్పిస్తే కొత్త చట్టాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. దొంగతనాలు, దోపిడీలు, బెదిరింపులు, దౌర్జన్యాల పట్ల పోలీస్ శాఖ సీరియస్ గా తీసకుంటుందని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ అన్నారు. ఈ మధ్య జరుగు తున్న దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంతేకాకుండా ఇంటి యజమానులు ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు ఎలాంటి విలువైన బంగారం, నగదు ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగతమైన భద్రతతో కూడిన బాధ్యతలు తీసుకుంటేనే నేరాలు అదుపులోకి వస్తాయని, ఇందుకు పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎటువంటి అనుమానస్పందంగా తిరిగిన వ్యక్తులు గాని అపరిచిత వ్యక్తులు గాని కనిపించినట్లయితే వెంటనే 100 నెంబర్ గాని లేదా తనకు ఫోన్ చేసి సమాచారం అందించి నేరాల అదుపుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోని సహకరించాలని కోరారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరంగా పాటు పడతామని, ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే తమకు తెలియజేయాలని ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడానికి సిద్ధం**
**మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి లక్ష్యంగా మహిళ శక్తి పథకం**
**మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి**
**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మహిళలు ఆర్థికంగా దిగినప్పుడే కుటుంబాలు రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ సమావేశ మందిరం,,మెప్మా రిసోర్స్ పర్సన్స్ మహిళా సంఘ సభ్యులతో మహిళాశక్తి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తామని అన్నారు.మహిళా క్యాంటీన్‌లతో పాటు స్త్రీనిధి లింకేజీ,బ్యాంకు లింకేజీల ద్వారా నిధులు సమకూర్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణసదుపాయం కల్పిస్తామన్నారు.రాబోయే సంవత్సరంలో ఒక 11 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని ఇట్టివి వ్యాపారాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని,మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని,సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించాలని వడ్డీ లేని రుణాలపై అవగాహన కల్పించాలని ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి 2 లక్షల భీమ సౌకర్యం ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ప్రమాదవశాత్తు భీమా 10 లక్షలు,వ్యాపారమునకు సంబంధించి నైపుణ్యాలను,మార్కెటింగ్,బ్రాండింగ్

డెవలప్ చేయుట,అమ్మ ఆదర్శ స్కూల్‌లోని విఓ ప్రెసిడెంట్ ద్వారా స్కూల్ బిల్డింగ్ రిపేర్లు చేయించడం మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేయించడం,స్కూల్ యూనిఫాంలు ఇతర ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల యూనిఫాంలు,ప్రభుత్వ ఉద్యోగుల యూనిపాంను స్వయం సహాయక సంఘ మహిళల ద్వారా కుట్టించడం,డ్వాక్రా బజార్లు ద్వారా



మహిళ సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం,మీసేవా సెంటర్లు జిల్లాకు ఒక క్యాంటీన్ మహిళలచే నిర్వహించేల చేయడం,ఫుడ్ సెక్టార్/నాన్ ఫాం సెక్టార్‌లో మహిళలను మహిళశక్తిపరిధిలోకి తీసుకురావాలని,సర్వీస్ సెక్టార్‌లలో బ్యాంకు మిత్ర,పశుమిత్ర,కృషిమిత్రలను గుర్తించి శిక్షణ ఇచ్చి సంబంధిత రంగాలను నిర్వహించేలా చేయడం వంటివి చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో రఘువరన్,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,మెప్మా,ఎవో శ్రీనివాస్‌గౌడ్,డియంసి సునీత,టియంసి రజిత,మెప్మా,రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి గ్రామంలో రోడ్డు సమస్యతో ఇబ్బందులు

**వెలుగని వీధి దీపాలు**

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో రోడ్లు,వీధి దీపాలు సక్రమంగా లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలో లోపలికి వెళ్లడం మొదలుకొని ఊరు చివర వరకు ఉన్న తారు రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామస్తులతో పాటు ఆరోడ్డు వెంట వెళుతున్న ప్రజలు వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు.నిత్యం ఆరోడ్డు గుండా రాయికల్,కిష్టంపేట,అల్లిపూర్ తదితర గ్రామాలకు భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు అనేకంగా వెళుతుంటాయి.తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ఆరోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే గ్రామంలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో రాత్రివేళలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు.తారు రోడ్డు వెంట అనేక ట్రాక్టర్లు కేజి వీల్స్‌తో వెళ్లడంతో తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతున్నట్లు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలో ఉన్న తారు రోడ్డును బాగు చేయాలని అలాగే గ్రామంలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు వెంట డాక్టర్‌తో కేజి వీల్స్ వెళ్లకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో పనులు పంపిణీ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్‌కట్ చేసి,కార్యాలయం ఆవరణలో చెట్లను నాటి అనంతరం పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాలకు దీటుగా ఎన్నో ఐటీ పరిశ్రమలను తెలంగాణ రాష్ట్రానికి నెలకొల్పడానికి విశేషంగా కృషి చేయడమే కాకుండా విదేశాలలో సైతం ఎన్నో దిగ్గజ ఐటీ పరిశ్రమల సమావేశాల్లో హాజరై ఎప్పటికప్పుడు ఐటి పరిశ్రమల స్థాపన లక్ష్యంగా దూసుకుపోతూ నేడు తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో ప్రపంచంలో విదేశాలతో పోటీపడే విశేషంగా కృషి చేసిన ఘనత కెటిఆర్‌కే దక్కుతుందని అన్నారు.కెటిఆర్ ఔనత్యం వ్యక్తిత్వం,పోరాటపటిమ పరిపాలన విధానం నేటి యువత,నాయకులకు ఆదర్శం అని అన్నారు.బిఆర్ఎస్‌పార్టీ గత ప్రభుత్వ పాలనలో అనేక విదేశీ కంపెనీలను ఆకర్షించి తెలంగాణలో పెట్టుబడులు పెట్టించి తెలంగాణ రాష్ట్ర యువతకు లక్షల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కెటిఆర్ గారిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల మాజీ జెడ్పిటిసి మహేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్,వైస్ చైర్మన్ ఆసిఫ్,కౌన్సిలర్లు దేవేందర్‌నాయక్,అవారి శివకేసరి బాబు,బిఆర్ఎస్‌పార్టీ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,పట్టణ ఉపాధ్యాక్షుడు వొల్లెం మల్లేశం,మాజీ సర్పంచ్లు,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రజాప్రతినిధులు,మైనార్టీ నాయకులు,యువజన నాయకులు, ఉద్య మకారులు,మహిళలు,కార్యకర్తలు బిఆర్ఎస్‌పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# జగిత్యాల వార్త



## ఘనంగా వీరమ్మ బోనాల పండుగ శోభాయాత్ర

**శ్రీమడేలేశ్వర స్వామి వారి ప్రతిమతో ఊరేగింపు**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని రజకసంఘం ఆధ్వర్యంలో బుధవారం వీరమ్మ



బోనాల పండుగ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని బోనాల శోభాయాత్ర పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి టవర్ సర్కిల్ మీదుగా చింతకుంట చెరువు సమీపంలోని వీరమ్మ ఆలయం వరకు చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేకంగా తయారుచేసిన బోనాల శోభాయాత్రలో శ్రీ మడేలేశ్వర స్వామి వారి ప్రతిమతో ఊరేగింపు చేస్తారు.మడేలేశ్వర స్వామి ప్రతిమను పలువురిని ఆకట్టుకుంది.ఈ వేడుకలలో మహిళలు,రజక సంఘం నాయకులు కులబంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టణంలో బోనాలు పండుగలు

**బోనం ఎత్తిన చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆద్వర్యంలో శ్రీమడేలేశ్వర స్వామి,వీరమ్మ బోనాల పండుగ ఉత్సవాలు,బేడ బుడగ జంగాల సంఘం



ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు.ఈ బోనాల ఉత్సవాల్లో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ పాల్గొని బోనం ఎత్తుకొని మహిళలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పట్టణ ప్రజల అందరిని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చూడాలని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వారణాసి మల్లమ్మ తిరుమల్లయ్య,మహిళలు,బేడ బుడగ జంగం సంఘ నాయకులు,రజక సంఘం,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణానికి చెందిన కోటగిరి చంద్ర శేఖర్ ప్రమాదవశాత్తుగా గాయపడి హైదరాబాద్ మేడికవర్ ఆసుపత్రిలో కాలికి శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట జగిత్యాల వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ ఉన్నారు.

## రాబోవు స్థానిక ఎలక్షన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### - రాష్ట్ర బీసీ కార్యదర్శి బొమ్మెన శంకర్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

పట్టణ బీసీ సంఘం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కార్యదర్శి బొమ్మన శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలో సమగ్ర గణన చేపట్టి బీసీ



రిజర్వేషన్‌ను 27 నుండి 42 శాతం వరకు పెంచుతామని హామీ ఇచ్చారని ఇంత వరకు బీసీ లెక్కలు తీయకపోవడం బాధాకరమని వెంటనే సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్ పెంచాలని దీనిలో భాగంగా జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ కామారెడ్డి నుంచి కరీంనగర్ వరకు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఈ నెల 31 తేదీన కరీంనగర్‌లో జరిగే ముగింపు కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గం మరియు జగిత్యాల జిల్లా బీసీలు అత్యధికంగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి బొమ్మన శంకర్, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు నల్ల వెంకటేష్, బాష నర్సింగారావు, సాదుల్ల అంజయ్య, జిందా ప్రతాప్, గంగోలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం మహాలక్ష్మి



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాలక్ష్మి అమ్మవారి దయవల్ల కోరుట్ల నియోజకవర్గం ప్రజలు, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు అధికంగా కురిసి, పాడి పంటలు అధిక దిగుబడి రావాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కౌన్సిలర్ మర్రి సహదేవ్, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, పిప్పెర రాజేష్, తెడ్డు ఆనంద్, సురక్ష, వెంకటేష్, బత్తుల భరత్, బుర్ర మహేందర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్‌లు, బీఆర్‌ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన చట్టాలతో కఠిన చర్యలు

### - ఇరువురు దొంగల అరెస్ట్

### - 52 గ్రాముల బంగారు నగల స్వాధీనం

### - సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

నూతన చట్టాలతో నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, మెట్‌పల్లి పట్టణంలో దొంగతనానికి పాల్పడిన ఇరువురు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు, వారి నుండి 52 గ్రాముల బంగారు నగలు



స్వాధీనం చేసుకున్నట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చిరంజీవితో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మెట్‌పల్లి ప్రియదర్శిని



కాలనీలో ఇటీవల గుర్తు తెలియని నిందితులు ఇనుప రాడ్‌తో ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తెరిచి బంగారు ఆభరణాలు చోరీ చేసారని, మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వరరావు ఆదేశం మేరకు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ చిరంజీవి సిబ్బందితో కలిసి నిందితుల కోసం గాలిస్తుండగా.. పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద అనుమానంతో మెట్‌పల్లికి చెందిన శ్రీరామ్ శివసాగర్, కట్ట మల్లేష్‌లను అదుపులోకి తీసుకున్నామని అంతేకాకుండా శివసాగర్ అనే వ్యక్తి ఇబ్రహీంపట్నం శివార్లలో బాధిత మహిళ మెడలో కత్తితో బెదిరించి బంగారు పుస్తెల తాడు దోచుకోగా.. నిందితుల వద్ద 52.1 గ్రాముల బంగారం నగలు, 55 గ్రాముల వెండి, అక్టీవ స్కూటీ, ఒక మొబైల్ స్వాధీన పరుచుకున్నారని సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వెంటనే వారి యొక్క పూర్తి వివరాలు పోలీసులకు చేరుతాయని, ప్రతి గ్రామంలో రోడ్లపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వాటి ద్వారా నేరస్తుల వివరాలు క్లప్తంగా బయటపడతాయని, కొత్త చట్టాలు అమలులో ఉన్నాయని, కొత్త చట్టాల ద్వారా శిక్షలు కూడా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఇట్టి దొంగలను చాకచక్యంగా వల పన్ని సమాచారం సేకరించిన సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవి, పీసీలు కిరణ్, సంతోష్‌లను ప్రత్యేకంగా ఎస్పీగారు అభినందించినట్లు తెలిపారు.

## గంగపుత్రుల మొక్కులు చెల్లింపు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణ గంగపుత్రులు మహాలక్ష్మి అమ్మవారికి బుధవారం గొల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ఆషాడం మాస బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మహాలక్ష్మి అమ్మవారికి గొల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి బోనంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ అధ్యక్షులు పర్రె శంకర్, గంగపుత్ర సంఘం నాయకులు ఆర్మూర్ నరేందర్, పారిపెల్లి కిషన్, పారిపెల్లి శంకర్, వాల్గొట్ సాయిలు, మర్రి పోచయ్య, మానుకాల చిన్నయ్య, పారిపెల్లి రమేష్, ఆర్మూర్ రంజిత్, గంగారాం, శివ, రాజు, మానుకాల పోచయ్య, దుబ్బ రాజయ్య, ఆర్మూర్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఎంపీలకు చీరలు గాజులు పంపుతున్న బిఆర్‌ఎస్ నాయకుడు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

భారతదేశ యూనియన్ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన తరుణంలో తెలంగాణ రాష్ట్రం ఊసే ఎత్తని బడ్జెట్‌ను చూసి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిగ్గుపడాలి.



అందుకు నిరసనగా తెలంగాణ ఎంపీలకు గాజులు, చీరలు పోస్ట్ ద్వారా పంపుతున్నట్లు బిఆర్‌ఎస్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ రుద్ర శేఖర్ తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో 16 మంది ఎంపీ సీటును గెలుచుకున్న చంద్రబాబుకు 15 వేల కోట్ల నిధులు, బీహార్ నితీష్‌కు 12 ఎంపీ సీట్లకు 26 వేల కోట్ల నిధులు మంజూరు చేశారు. కానీ తెలంగాణలో ఉన్న 17 మంది సీట్లకు ఎందుకు బడ్జెట్‌లో అవకాశం ఇవ్వలేదు ప్రాంతీయ పార్టీలు ఉన్న చోటనేమో నిధులు జాతీయ పార్టీలు ఉన్న మన దగ్గర నిధులు ఇవ్వకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఢిల్లీకి బానిస అయిపోతున్నారు. బిజెపి ఎంపీలు గుజరాత్‌కి బానిసలు అయిపోతున్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గురించి అడిగే నాథుడే లేకుండా తయారవుతుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ఎంపీలు బుద్ధి తెచ్చుకొని పార్లమెంట్‌లో నిరసన తెలుపాలని ఆ నిరసనకు చీర గాజులు నల్ల మాస్కు పంపుతున్నానని వాపోయాడు. వాటితో పాటు నిరసన తెలపండి లేదా మీ పదవీకి రాజీనామా చేయండి మేము కూడా టిఆర్‌ఎస్ పార్టీ ప్రాంతీయ పార్టీ ఎంపీలను గెలిపించుకుంటాం మాకు నిధులు తెచ్చుకుంటామని అన్నారు.

## వర్షానికి తెగిన తాత్కాలిక రోడ్డును పరిశీలించిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్, ఫకీర్‌కొండాపూర్ గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పక్కన రాకపోకలకు తాత్కాలికంగా పోసిన రోడ్డు వర్షాల ప్రభావం వల్ల వరద ప్రవాహానికి కొట్టుకుపోవడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు బందు అయ్యాయి. దీంతో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వంతెన నిర్మాణ పనులను, కొట్టుకపోయిన రోడ్డును పరిశీలించి బ్రిడ్జి నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుదిగం గంగాధర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బాస శ్రావన్, క్యాతం తిరుపతిరెడ్డి, గడ్డం శంకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఎలాల వెంకట్‌రెడ్డి, కాశిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గడ్డం శేఖర్‌రెడ్డి, రాజశేఖర్ యాదవ్, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఇల్లంతకుంటలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

టిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి, సిరిసిల్ల నియోజక వర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు మండల టిఆర్ఎస్ నాయకులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లంతకుంట మండల మాజీ జడ్పిటిసి నాయకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ కెటిఆర్ హైదరాబాద్ నగరాన్ని ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా ఉండేందుకు గాను అహర్నిషలు కృషి చేశారని అన్నారు. అంతేగాకుండా కెటిఆర్ నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపాడని సిద్ధవేణు అన్నారు. మండల టిఆర్ఎస్ నాయకులు కెటిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులందరూ తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, వంతడుపుల మాజీ సర్పంచ్ కట్ట వెంకట రెడ్డి, ఇల్లంతకుంట టౌన్ ప్రెసిడెంట్ కూనబోయిన రఘు, మీసరగండ్ల అనిల్ కుమార్, బొల్లం వెంకటేశం, వొల్లాల రవి, తిరుపతి రెడ్డి తదితరులున్నారు.



## శ్రీవాణి పాఠశాల విద్యార్థులచే బోనాల పండుగ ప్రదర్శన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో నిర్వహించుకునే బోనాల పండుగ జాతరను తెలియ చెప్పుతూ ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీవాణి పాఠశాల విద్యార్థులు బోనాల పండుగ ప్రదర్శన బుధవారం రోజున చేశారు. బాలికలు, ఉపాధ్యాయినీలు నెత్తిన బోనాలు ఎత్తుకోగా, బోనాల ముందు బాలుర పోతరాజు వేషాలు వేసి, పాఠశాల నుంచి బస్టాండ్ మీదుగా గ్రామంలోని పోచమ్మ తల్లి గుడి వరకు వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం తిరిగి ఊరేగింపుగా పాఠశాలకు వెళ్లారు. ఈ ప్రదర్శన గ్రామ ప్రజల్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు బోనాల పండుగ ప్రాముఖ్యత తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే.సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యాయులు సుష్మ, రచన, మౌనిక, ప్రియాంక, స్వర్ణ, స్వరూప, శ్రీనివాస్, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పశు వైద్య కేంద్రం ఉంది ఉద్యోగ పోస్టులన్ని ఖాళీ

### - ఇన్‌ఛార్జి డాక్టరే ఆధారం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండల కేంద్రంలో పశు వైద్య కేంద్రం ఉంది కానీ అందులో పని చేసే ఉద్యోగ సిబ్బంది పోస్టులన్ని ఖాళీగానే ఉన్నాయి. మండలంలోని గాలిపల్లి గ్రామ పశు వైద్యాధికారి సతీష్ ఇల్లంతకుంట పశు వైద్య కేంద్రం ఇన్‌ఛార్జి డాక్టర్‌గా గత రెండేళ్లుగా కొనసాగుతున్నారు. ఇల్లంతకుంట పశు వైద్య కేంద్రం 1955 నుంచి పశు వైద్య సేవలు అందిస్తుంది. మండలంలో ఒకే పశు వైద్య కేంద్రం ఉండటం వల్ల పశు వైద్యానికి ఇబ్బందులు ఎదురవుతున్నందున గాలిపల్లిలో మరో పశు వైద్య కేంద్రం ఏర్పాటు చేశారు. ఇల్లంతకుంట పశు వైద్య కేంద్రానికి చుట్టూ పక్కల గ్రామాల రైతులు, యాదవులు తమ పశువులను వైద్యానికి తీసుకొస్తారు. ఇల్లంతకుంటకు అతి దురాన ఉన్న సిరికొండ, దాచారం, అంతగిరి, పెద్ద లింగాపురం, కందికట్కూర్, పొత్తూరు, రేపాక గ్రామాల నుంచి రైతులు, యాదవులు తమ పశువులను ఇల్లంతకుంట పశు వైద్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకొస్తుంటారు. ఇన్‌ఛార్జి డాక్టర్ ఉంటే వైద్యం అందిస్తాడు.. లేకుంటే రైతులు తాము తీసుకొచ్చిన పశువులను తిరిగి తమ గ్రామాలకు తీసుకెళ్తూ ఉంటారు. వర్షాకాలంలో పశువులు, గొర్లు, వివిధ రోగాలకు గురవుతాయని, వాటి వైద్యానికి గాను ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు, యాదవులు అంటున్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్న పశు వైద్య కేంద్రంలో కనీసం వెటర్నరీ అసిస్టెంట్‌నైనా నియమించాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.



## ఘనంగా కెటిఆర్ బర్త్‌డే వేడుకలు

### - ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంలో కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కెటిఆర్ లక్ష్మీనరసింహా స్వామి దీవెనలతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాజకీయంగా మరింత ఎదిగి ప్రజా సేవలో నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, మాజీ ఎంపిపిలు పడిగెల మానస రాజు, పూసపల్లి సరస్వతి, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగి రెడ్డి రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మదన్, మాజీ సర్పంచ్ గనప శివ జ్యోతి, ఎంపి మాజీ డైరెక్టర్ సద్ద రోజా, కందుకూరి రామగౌడ్, క్యారం జగత్, భానుమూర్తి, తిరుపతి, రమేష్, విజయ్, బుస్స లింగం, ముత్యం రెడ్డి, జగన్, బిక్షపతి, ప్రకాష్ తదితరులున్నారు.



## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాజి మంత్రి స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట తారకరామరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ బిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి అధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రభుత్వ అసుపత్రులో రోగులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం తెలంగాణ భవనంలో కేక్ కట్ చేశారు. క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిఫ్టెప స్మైల్ లోభాగంగా 25వేల చెక్కుల అర్ధిక సహాయంగా అందించారు. రక్తదాన శిబిరాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మణ్ కొండురి రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తోట అగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అగ్గిరాములు, నాయకలు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

### - వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, భోజనం ఏర్పాటు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని మండపల్లిలో ఉన్న ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో కెటిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీ కేక్ కట్ చేసి వృద్ధులకు



పండ్లు పంపిణీ చేసి, భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్లను అభివృద్ధి పథంలో నిలిపిన గొప్పన నేత కెటిఆర్ అని కొనియాడారు. కెటిఆర్ ప్రజా నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మాజీ ఎంపిపిలు పడిగెల మానస రాజు, పూసపల్లి సరస్వతి, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగమామిడి వెంకట రమణారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వలకొండ వేణుగోపాల్ రావు, మాట్ల మధు, జక్కుల రవీందర్, గనప శివ జ్యోతి, రమేష్, మాజీ ఎంపిటిసి దుర్గ ప్రసాద్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మదన్, నాయకులు కొండల్ రావు, జక్కుల నాగరాజు, నవీన్ రావు, గుగ్గిల్ల అంజయ్య, శంకర్ రెడ్డి, ఆవునూరి వెంకట రాములు, బుస్స లింగం, నక్క రవి, కొత్త సంతోష్, కట్ట రవి, అమర్ రావు, పన్యాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, భాను మూర్తి, రషీద్, అనిల్ గౌడ్, కనకరాజు తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని డిఈఓకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గతంలో పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు పని చేసే వారని తెలిపారు. ఇందులో ఒక ఉపాధ్యాయుడు సంవత్సరకాలంగా సెలవుల్లో ఉన్నాడని, మరో ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీల్లో భాగంగా వేరే పాఠశాలకు వెళ్లారని తెలిపారు. దీంతో పాఠశాలలో ముగ్గురే ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థులకు విద్యా బోధన ఇబ్బందికరంగా మారిందని, పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించి, పిల్లల చదువును, భవిష్యత్‌ను కాపాడాలని డిఈఓకు వినతి పత్రం అందజేసి, గ్రామస్తులు కోరారు. ఇందులో మాజీ సర్పంచ్‌లు పొన్నం లక్ష్మణ్, వలకొండ వేణుగోపాల రావు, గ్రామస్తులు తదితరులున్నారు.



# అర్హులైన వినియోగదారులను గుర్తించాలి

- రూ.50 కోట్ల రుణాలు పంపిణీ చేయాలి - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆగస్టు 15 నాటికి రూ.50 కోట్ల రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున,అర్హులైన వినియోగదారులను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు చేయుటకు యూనియన్ బ్యాంక్ యొక్క ఆర్‌ఎచ్ అరుణ సవితా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ యొక్క అన్ని మేనేజర్‌లు,ఎస్‌ఈఆర్పి మెప్మా బృందాలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి రూ.50 కోట్ల రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున,అర్హులైన వినియోగారులను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎస్‌ఈఆర్పి,మెప్మా బృందాలను ఆదేశించారు.మండల వారీగా పురోగతిని,ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి మహిళలకు రుణాలు సులభతరం చేయడానికి అన్ని ఫీల్డ్ ఫంక్షనరీలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.అదనంగా పెద్దరైస్ మిల్లులను




గుర్తించేందుకు సంబంధిత విభాగాలను కలెక్టర్ ఆదేశించారు.బ్యాంకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి,యూనియన్ బ్యాంక్ ఏజిఎం సివకోటయ్య,డిఆర్‌డిఎ పిడి సంపత్‌రావు,లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

# తాత ఆశయాలను కొనసాగిస్తా.. పేదలకు అండగా నిలుస్తా

- 13వ వర్ధంతి సభలో ఓడితల ప్రణవ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తనవంతుగా అలుపెరుగని కృషి చేసిన రాజకీయ దురందరుడు తాత ఓడితల (సింగాపూర్) రాజేశ్వర్‌రావు ఆశయాలను కడదాక కొనసాగిస్తానని, పేద ప్రజలకు అండగా నిలుస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్‌రోడ్డులో సింగాపూర్ రాజేశ్వర్‌రావు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబు, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, మాజీ శాసనసభ్యులు అరెపల్లి మోహన్‌లు రాజేశ్వర్‌రావు కాంస్య విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానాలను ఇలాగే.. వారికి సేవలందిస్తూ, వారి ప్రేమను పొందుతామని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో గత సంవత్సరం తాత సింగాపూర్ రాజేశ్వర్‌రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం విధితమే. 13 సంవత్సరాలు గడిచిపోయిన ప్రజల మధ్య తాత రాజేశ్వర్‌రావు ఉన్నట్లు అందరు భావించడం తమ కుటుంబ అదృష్టం అన్నారు. ఆపదలో ఉన్న వారిని, సహాయం ఉన్న వారికి లేదనకుండా తమ వంతుగా చేతనైన సహాయం చేయడమే.. రాజేశ్వర్‌రావు నైజమని ఆయన ఆశయాలను ఇలాగే కొనసాగిస్తామన్నారు. అందులో భాగంగానే సింగాపూర్ గ్రామంలో నిరుపేద విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు వచ్చినప్పటికి చదివే ఆర్థిక స్థోమత లేకపోవడంతో వేల్పుకొండ సంజీవినిని తాను డబ్బు ఖర్చు పెట్టి చదివిస్తానని, ఆమె డాక్టర్ అయి పేదలకు చికిత్స అందించే వరకు తాను సహాయం చేస్తానని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్



పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన రక్షిత మంచినీరు అందించేందుకు ఫ్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను ఈ రోజు అందించడం జరిగిందన్నారు. తాత రాజేశ్వర్‌రావు వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, పాలు, బ్రెడ్ రోగులకు అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు విద్య, వైద్యం అందిచేందుకు తాను ఎల్లవేళలా సిద్దంగా ఉంటానని ప్రణవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్‌లు మాట్లాడుతూ ఓడితల కుటుంబం అంటేనే.. హుజురాబాద్ ప్రాంతంలో అక్షయపాత్రలాంటిదని, పేదలకు సహాయపడడంలోనే భగవంతుని సానిహిత్యం పొందుతామని భావించే వారిలో సింగాపూర్ రాజేశ్వర్‌రావు కుటుంబం ఒకటని, ఆయన ఆశయాలను చిన్న వయస్సు నుండే ఆయన మనమడు ప్రణవ్.. ప్రజలపై మమేకమై కొనసాగించడం హుజురాబాద్ ప్రాంత ప్రజల అదృష్టమని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ కౌరు సుగుణాకర్ రెడ్డి, విజయ్, కొండాల్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సొల్లు బాబు, గూడెపు సారంగపాణి, పుల్లూరి సదానందం, పూదరి శివ, పూదరి రేణుక, పుల్లూరి రాధలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి తరలివచ్చారు.

# జిల్లా వైన్స్ నిర్వహకులతో అబ్కారీ శాఖ అధికారుల కుమ్మక్కు..?

- జిల్లా వ్యాప్తంగా కోట్లల్లో అక్రమ వ్యాపారం
- బార్‌లను తలపించేలా పర్మిట్ రూంలు - మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ అధికారులు ?
- అక్రమ సిట్టింగ్‌లకు అడ్డుకట్ట వేసేది ఎవరు ?
- వరుస కథనాలు ప్రచూరించినప్పటికీ పట్టించుకోని జిల్లా పాలనాధికారి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మనీ మేక్స్... మెనీ థింగ్స్... అన్న చందంగా ఉంది. డబ్బుంటే ప్రపంచంలో ఏదైనా సాధించగలుగుతాం... అనే చందంగా తయారయ్యింది పెద్దపల్లి జిల్లా పని తీరు. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వాలను, ప్రజలను శాసించే అధికారం ఉంటుందని పెద్దపల్లి జిల్లా ఉదాహరణకు చెప్పవచ్చు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా పెద్దపల్లి జిల్లాలోని వైన్ నిర్వహకులు బార్లను తలపించే విధంగా టేబుల్స్, చైర్స్ వేసి మందుబాబులను మరింత మద్యం త్రాగే విధంగా వైన్స్ నిర్వహకులు నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములలో ఎలాంటి అనుమతులు లేనప్పటికీ పర్మిట్ రూములు అంటే ప్రభుత్వం నిర్దేశించిన ఒక వైశ్యాలం రూంలో మద్యం సేవించి వ్యక్తులు తీసుకున్న మద్యాన్ని నిల్చోని మద్యం సేవించాలి. కానీ పెద్దపల్లి జిల్లాలో ఏ వైన్స్ షాప్‌కు వెళ్లిన జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా బార్లను తలపించే విధంగా పర్మిట్ రూంల పేరుతో చైర్స్, టేబుల్స్ వేసి అంతేగాకుండా పర్మిట్ రూములలో ఎలాంటి మాంస ఆహార పదార్థాలు అమ్మకూడదని నియమ, నిబంధనలు ఉన్నప్పటికీ చికెన్, మటన్, బోటి, ఫిష్, తలకాయ, ఎగ్స్ ఆహార పదార్థాలు విక్రయించేలా ప్రోత్సహిస్తున్నారు. ఆబ్కారీ శాఖ అధికారులు వైన్స్ నిర్వహకులు ఇచ్చే లంచాలతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. వైన్స్ నిర్వహకులు మాత్రం అవేవి నిబంధనలు తమకు వర్తించవన్న చందంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అంతేగాకుండా సామాన్యుల నుంచి మరింత ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు పర్మిట్ రూంలలో చికెన్, మటన్, ఫిష్, ఎగ్స్,




బోటి, తలకాయ వంటి ఆహార పదార్థాలకు ఒక్కో ప్లేట్‌కు 50 నుంచి 70 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు మద్యం ప్రియుల నుంచి బార్లలో వేసి అధిక బిల్లులా కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న పలు మార్లు వరుస కథనాలు జాతీయ వార్త దినపత్రికలోప్రచూరితమైనప్పటికీ ఆబ్కారీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారినప్పటికీ వైన్స్ నిర్వహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వైన్స్ నిర్వహకులు ఆబ్కారీ శాఖ అధికారులకు మామూల్లు ముట్ట జెప్పడంతోనే అటు వైపు కన్నెత్తి చూడకుండడా వ్యవహరిస్తున్నారని జిల్లా ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ నిజాన్ని నిర్భయంగా వార్త జాతీయ దినపత్రికలో పలుమార్లు ప్రచూరితమైనప్పటికీ, జిల్లా అధికారుల్లో ఎలాంటి చలనం లేని చందంగా ఉంది. ఇకనైనా జిల్లా అధికారులు ఆక్రమ సిట్టింగ్‌ల నిర్వహణపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం
# ఇండ్లను వెంటనే కేటాయించాలి



ఇండ్లను కేటాయించిన తర్వాతనే సి టైప్ క్వార్టర్స్‌ను ఖాళీ చేయించాలి
నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలి
డాక్టర్ భోగ శ్రావణి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌ను తన కార్యాలయంలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని వినతిపత్రం అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా.భోగ శ్రావణి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని 9వ వార్డులో సీ టైప్ క్వార్టర్స్‌లో దాదాపు 150 నిరుపేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ఎస్సారెస్పీ అధికారులు వచ్చి క్వార్టర్స్ ఖాళీ చేయాలని తెలిపి వెళ్లారు.దీంతో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఉన్నపలంగా ఖాళీ చేయడం ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున వారికి కొంత సమయం ఆరు నెలల గడువు ఇవ్వగలరని కోరుతున్నారు.కూలి పనిచేస్తూ,చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారు ఈ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు.మీరు వారిపై దయతలచి నూకపల్లిలో నిర్మాణం చేస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్,పట్టణ ప్రదాన కార్యదర్శి ఆముద రాజు,పట్టణ మాజీ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,9వ వార్డు కంటెస్టెండ్ కౌన్సిలర్ గడ్డల లక్ష్మి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి మునిగిన పంట పొలాలు

- ఆందోళన చెందుతున్న రైతులు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు నాట్లు వేసిన వరిపొలాలు నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటు వేసిన కొద్దిడ రోజులకే నీట మునగడంతో వరి మొలకలు కుళ్లిపోయి దిగుబడి రాక రైతులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పదిరోజుల ముందు వర్షాలకు ఎదురుచూసిన రైతులు అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు కురియడంతో జోరుగా వరినాట్లు ప్రారంభించారు. కురుస్తున్న వర్షాల వల్ల వరి పొలాల్లోకి అధిక నీరు చేరిన పంట మునిగిపోతుందన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తుండడంతో సంతోషంగా ఉన్న వేసిన పంట నీరు మునగడంతో బాధగా ఉందన్నారు. విత్తనాలకు ఎరువులకు పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేశాక మునిగిపోవడంతో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుచున్నారు.

# తండాలో తీజ్ ఉత్సవాలు

**పాలకుర్తి, ప్రభాత వార్త:** మండలంలోని బాంబుల నాయక్ తండా పరిధీలోని రాజీవ్ తండాలో బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ తీజ్ ఉత్సవాలు జరిగాయి. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ ను స్మరించుకుంటూ లంబాడీలు తీజ్ వేడుకలను జరుపుకున్నారు. తమ కుటుంబాలంతా ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా ఉండాలంటూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండ కోశాధికారి బాదావత్ సమ్మయ్య, జగన్, రాజు, ఫుల్ చంద్ హాజరు కాగా కార్యక్రమాన్ని తన సొంత ఖర్చులతో మాజీ ఉప సర్పంచ్ బాదావత్ జ్యోతి శంకర్ నిర్వహించారు.



# గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి






**- ఇబ్బందులను అధిగమించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇరిగేషన్ అధికారులు ఎస్డీసీతో భూసేకరణ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో భూసేకరణ పనులు ఎంతవరకు వచ్చాయి, ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది, ఎప్పటి వరకు పూర్తి చేస్తారు, ఇబ్బందులు ఉన్న చోట తీసుకుంటున్న చర్యలు ఏంటి అని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూసేకరణపై పలు అంశాలను దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులు చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్న చోట అధికారులు వెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ భూసేకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ మేరకు అధికారులు భూసేకరణ పూర్తి చేసి త్వరగా పనులు చేపట్టేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మి కిరణ్, ఎల్ఎండి ఈఎంసీ శంకర్, ఎల్ఎండి ఎస్ఈ శివకుమార్, ఎస్డిసి కిరణ్ ప్రకాష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# చెస్ పోటీలలో పారమిత విద్యార్ధుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఇటీవల కరీంనగర్ పట్టణంలో విశ్వనాధ్ చెస్ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత విద్యార్థులు మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. 7 సంవత్సరాల విభాగంలో 2వ తరగతి చదువుతున్న డి.శ్రీతన్ ప్రథమ స్థానాన్ని, రూ.1000 నగదు పురస్కారాన్ని, 9 సంవత్సరాల విభాగంలో 5వ తరగతి చదువుతున్న బి.నాగత్రిభువణి ద్వితీయ స్థానం, రూ.5వేల నగదు పురస్కారాన్ని, 5వ తరగతి చదువతున్న ఎం.అభిజ్ఞ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే 11 సంవత్సరాల విభాగంలో 6వ తరగతి చదువుతున్న బి.అమన్ రామ్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రూ.1000 నగదు పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర స్థాయి చెస్ చాంఫియన్ షిప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు కె.నాగరాజును పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, ఈ.వినోద్ రావు, టిఎస్‌వి రమణ, వియుఎం ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వద్దు

**- మిస్సింగ్ కేసులు త్వరితగతిన ఛాలెంజ్‌గా తీసుకొని డిటెక్ట్ చేయాలి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. మిస్సింగ్ కేసులు త్వరితగతిన ఛాలెంజ్‌గా తీసుకొని డిటెక్ట్ చేయాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని డిసిపి, ఎసిపిలు, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో కమిషనరేట్ యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ, యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసుల, ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎస్‌హెచ్‌ఆర్‌సి, మహిళా కమిషనర్‌కు సంబంధించిన అప్పీల్ ఫిటిషన్ పెండింగ్‌పై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. సిపి మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని అన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండటంతోపాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. ప్రతి సిడి ఫైల్‌ను అందులో ఉన్న డాక్యుమెంట్స్‌ను పరిశీలించి, కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలని అన్నారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టాలని అన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీసు, ఇతర శాకల అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, సిసిఎస్ఎ ఎసిపి వెంకటస్వామి, పెద్దపల్లి జోన్ సిఐలు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రామచందర్ రావు, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐలు పాల్గొన్నారు.









# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బుధవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో బారి కేక్ కట్ చేసారు. అనంతరం పూల, పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి తోటి బ్యాచ్ మెట్స్ ఆర్ధిక సహాయం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కానిస్టేబుల్ వేముల సంతోష్ కుమార్ అనారోగ్య కారణాలతో మరణించడంతో తోటి 1996 కళ్యాణ్ డ్యాం తిరుపతి ట్రైనింగ్ సెంటర్ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని బుధవారం రూ.55వేల ఆర్థిక సహాయం సంతోష్ కుమార్ సతీమణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, వేణు, శ్రీనివాస్, శేఖర్, ప్రభాకర్, రంగారావు, అన్వర్, మోహన్ లాల్, ఫోటో శ్రీను, శేఖర్ సివిల్, పరశురామ్, రామస్వామి, మల్లయ్య, ఒస్కుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాల విద్యపై పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌లతో సమీక్షించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల తనిఖీ నిర్వహించిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా ప్రమాణాలను వివరాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఇంటికి వెళ్లి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకాడమిక్ పిఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



హుజూరాబాద్ వార్త

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి

### కాంగ్రెస్, బిజెపి ఎంపిలను నిలదీయండి
### ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**




కేంద్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ఎన్‌డిఎ ప్రభుత్వం పక్కరాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌కు 15వేల కోట్లు, ఆ సమీ పాన ఉన్న బీహార్ రాష్ట్రానికి 53వేల కోట్లు నిధులు అక్కడి ప్రభు త్వాలు సాధించుకుంటే.. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణలో ఎన్నికైన 8మంది కాంగ్రెస్ ఎంపిలు, 8మంది బిజెపి ఎంపిలు నిమ్మకు నిరెత్తన్నట్లు ఉండిపోవడం సిగ్గుచేటని, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ బిఆర్‌ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు ఢిల్లీలో రెండు రోజుల పాటు తిరుగుతూ, సోషల్ మీడియాలో " హెక్టిక్ డే " అని పెట్టారని, హెక్టిక్ డే అని తిరుగుతూ కనీసం సెప్టిక్ ట్యాంక్ కట్టే పైసలు కూడా తేలేదని కౌశిక్‌రెడ్డి ఎద్దెవ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో గత చరిత్రలో ఎన్నడులేని విధంగా తెలంగాణ ప్రజానికం భారతీయ జనతా పార్టీకి 8పార్లమెంట్ స్థానాలలో గెలిపిస్తే.. ఆ ప్రజల మనో భావాలను గౌరవించి కేం ద్ర బిజెపి మోడి ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్ల చల్లిందని, ఇది మన రాష్ట్ర ఎంపిలకు సిగ్గు.. సిగ్గు అని ఆయన ఆవహేళన చేసారు. పంజాబ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులు కేటాయింపు జరపకపోతే ఆప్ పార్టీ ఎంపిలు పార్లమెంట్‌లోనే నిరసన గళం వినిపించారని, మరి తెలం గాణ లోని ఎంపిలు నిరసనలు ఎందుకు తెలుపలేదని కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఒక్క రూపాయి నిధి సాధించలేని బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు రేపు రానున్న కాలంలో ఈ ప్రజలకు మీవల్ల ఒరిగే లాభమేమిటని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ఒరగపెట్టింది ఏమిటని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్, బిజెపి పార్టీ చీకటి ఒప్పందాలపై నిలదీస్తామని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాంగ్రెస్, బిజెపి పార్టీలు కేంద్రానికి తాకట్టు పెట్టాయని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం మిత్రపక్షాలను కాపాడుకోవడానికి, వారి అధికారాన్ని కడదాక కొనసాగించడానికి మాత్రమే బడ్జెట్ రూపొందించారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి ఎంపిలను కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎక్కడ రూపాయి బిళ్ల కేటాయింపు లేకపోవడాన్ని ప్రజలు ఎంపిలను ప్రశ్నించాలని కౌశిక్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథం 10సంవత్సరాలు ముందుకు కొనసాగి, ఒక్కసారిగా సతికిల పడిపోయిందని కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసామని పేపర్ యాడ్స్ ఇచ్చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని, రేషన్ కార్డు, ప్రభుత్వ పెన్షన్, పిల్లల పైచదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకునేందుకు ఐటి చూపెడుతున్న గరీబు రైతులకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీలో మొండిచెయ్యి చూపిందని, ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతామని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికి సగం మందికి పైగా పేద రైతాంగానికి రుణమాఫీ జరగలేదన్నారు. రైతులు, సింగిల్ విండో కార్యాలయాల చుట్టూ, బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వాపోయారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, డాక్టర్ వివేకానందలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న మున్సిపల్ మేనేజర్లకు ఘన సన్మానం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బదిలీలో భాగంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మేనేజర్ భూపాల రెడ్డి హుజురాబాద్ మున్సిపాలిటీకి బదిలీ కాగా, సిరిసిల్ల మున్సిపాలిటీలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న రాజిరెడ్డి జమ్మికుంట మేనేజర్ గా మున్సిపాలిటీకి బదిలీ కాగా వారితో పాటు బదిలీ అయిన అకౌంటెంట్ విమల, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్, భవర్ సింగ్, బిల్ కలెక్టర్ పాతకాల సంపత్, రామగిరి బాలా గంగాధర్ తిలక్ లు బదిలీ కాగా వారిని ఘనంగా సన్మానించారు. బదిలీల్లో జమ్మికుంట మున్సిపాలిటీకి వచ్చిన వారిని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ మోహమ్మద్ అయాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### రిటైర్డ్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని చాణక్య తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (తాప్రా) జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగె చంద్రయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించి నూతన పిఆర్సీ ని జూలై 2023 నుండి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా పెన్షనర్స్ ఈహెచ్ఎస్ స్కీంను అమలు పరుస్తూ ప్రతి జిల్లాకు రెండు వెల్‌నెస్ సెంటర్ లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు పెన్షనర్స్ జేఏసి హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 30వ తేదిన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కట్టా నాగభూషనం చారి, ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, మునీరోద్దీన్, రామస్వామి, హుజురాబాద్ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, కోశాధికారి మండల వీరస్వామి, జమ్మికుంట గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం, గాజె గంగయ్య, రహీం, సారభద్ర స్వామి, కాంతయ్య, దేవయ్య, హసన్, రామబ్రహ్మం, లక్ష్మయ్య, బిట్టు సమ్మయ్య, రవీంద్ర చారి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు పాత ఇండ్లు నేలమట్టం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో పాక్షికంగా ఇండ్లు దెబ్బతినడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో నేలమట్టమయ్యాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లోని ఇండ్లు పాక్షికంగా దెబ్బతినడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో గోడలు కూలి నేలమట్టమయ్యాయి. అందులో భాగంగా మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి రాజేందర్, ఆరెల్లి ఎల్లయ్య, తాళ్ళపల్లి మొండయ్య లకు చెందిన పెంకుటిల్లు లు వర్షాలకు గోడలు కూలి నేలమట్టమయ్యాయి. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.... సంబంధిత అధికారులు చొరవ తీసుకోని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే రకంగా వర్షం కొనసాగితే తమ ఇండ్లు పూర్తిగా కూలిపోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో ఇండ్ల పరిస్థితి ఇలాగే నెలకొంది.

# నిధులు ఇవ్వని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కేంద్ర బడ్జెట్ లో కరీంనగర్ జిల్లాకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జిల్లా ప్రజలు కేంద్రాన్ని నిలదీయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లా నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఉండి కూడా జిల్లాకు నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విభజన హామీల్లో భాగంగా ఉమ్మడి జిల్లాకు ట్రిబుల్ ఐటి ఇవ్వాల్సి ఉండగా బడ్జెట్ లో ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేయడం తప్ప కరీంనగర్ జిల్లాకి బండి సంజయ్ చేసింది ఏమి లేదని అన్నారు. జిల్లాకు ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం మూలంగా పెద్ద ఎత్తున ఉన్న కార్మిక వర్గం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని అని ప్రశ్నించారు. కార్పోరేట్ సంస్థల అనుకూల విధానాల కొనసాగింపే ఈ కేంద్ర బడ్జెట్ అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలపై పెను భారాలు మోపడం ఖాయమని అన్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకుండా ఉపాధి కల్పన ఊసే లేకుండా బడ్జెట్ ఉందన్నారు. విద్యా, వైద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా ప్రతి సంవత్సరం బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారన్నారు. అభివృద్ధి నిరోధకులుగా ఉన్న తెలంగాణ బిజెపి ఎంపిలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, జక్కుల రమేష్ యాదవ్, బాసిర సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆహారం విషయంలో జాగ్రత్తలు అవసరం

## - ఆల్ఫోర్స్‌ల అధినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ఆహారం తీసుకునే విషయంలో జాగ్రత్తలు అవసరమని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు హెల్తీ ఫుడ్, అన్ హెల్తీఫుడ్‌పై అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వందేళ్లు జీవించారని, ప్రస్తుత కాలంలో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల ఆయుష్షు తగ్గిపోతుందని అన్నారు. ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మానవ మనుగడకు ప్రమాదం తప్పదని అన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు, అన్ హెల్తీ ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. విద్యార్థులకు రోజు అరటి పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలను అందించాలని, కుర్కురేలు, ఐస్ క్రీములు, చాక్లెట్లతోపాటు జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం వివిధ సబ్జెక్ట్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మాజీ మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద మాజీ ఎంపిపి బాలాజీరావు, మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు సూర్య శ్యాం ఆధ్వర్యంలో కేక్ కట్



చేసి, స్వీట్లు పంపిణీచేసి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత కెటిఆర్‌ను ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వస్తున్నారని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించిన యువ డైనమిక్ లీడర్ కెటిఆర్ అని, యువతకు స్ఫూర్తిగా నిలిచి అనేక ఐటి పరిశ్రమలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేసిన మహోన్నత నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, పాల రామారావు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పారుపల్లి గణపతి, రేవెల్లి తిరుపతి, పసిడ్ల సంపల్, శీలం శంకర్, గొట్టం మహేష్, సాజిద్, బోయిని రాజమల్లు, రఫీక్, గందె మల్లికార్జున్,

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ భజ గోవిందం లాగా ఉందని, ఎన్డీఎ ప్రభుత్వ వైఖరిని ఏఐటియుసి డిస్టిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్ ఎండగట్టారు. లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గం కాంట్రాక్ట్ వర్కర్లు, స్కీం వర్కర్లు కేంద్ర ఎన్డీఎ ప్రభుత్వ దృష్టిలో లేరా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. ఎన్నికల్లో స్కీం వర్కర్లను రెగ్యూలర్ చేద్దాం, కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా అందర్ని రెగ్యూలరైజ్ చేద్దాం, ఔట్‌సోర్సింగ్ అనే పదం రాకుండా అందరిని రెగ్యూలర్ చేద్దాం, సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేద్దాం అని ఎన్నికల ముందు నమ్మబలికిన ఎన్డీఎ ప్రభుత్వం బడ్జెట్ భజ గోవిందం లాగా గుండు సున్న చూపించడం ఆశ్చర్యంగా, అస్యస్పందంగా ఉందని కడారి సునీల్ కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. శ్రామిక జనావళి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# 306 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో బుధవారం డీఎసీ ్స పరీక్షకు 306 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా వాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 372 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 306 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జెఎన్‌టియులో 197 మంది అభ్యర్థులకు 152 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 85 మంది అభ్యర్థులకు 79 మంది అభ్యర్థులు, ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో 90 మంది అభ్యర్థులకు 75 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, బుధవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఈఓ తెలిపారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి పంచారు. రాష్ట్ర అభివృద్ధి కోసం గడిచిన పదేళ్ల కాలంలో అద్భుతమైన ప్రతిభ పాఠవాలు ప్రదర్శించి, దేశ నేతలను సైతం అబ్బుర పరిచిన గొప్ప నేత కెటిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ రాష్ట్ర నాయకులు మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, ఎల్.వెంకటేష్, ఐ.సత్యనారాయణ, ప్రవీణ్, రాజేశం, సాయి, లక్ష్మణ్, శ్రీను, జోసెఫ్, మల్లేష్, పులిపాక శంకర్, మహేందర్ రెడ్డి, రెహమాన్ తిరుపతి, రొడ్డ సంపత్, కళాధర్ రెడ్డి తదితరులున్నారు.



# యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి భవిష్యత్

## - సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి భవిష్యత్ ఉందని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన, మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయినటువంటి ఐదుగురు మాజీ ఉద్యోగుల వారసులకు ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను బుధవారం జిఎం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ 2 ఏరియాలోని వీరికి పోస్టింగ్ ఇచ్చినట్లు, ఇందులో నలుగురు పురుషులు, ఒక మహిళ ఉన్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం అంటే కష్టంతో కూడుకున్నదని, దానిని యువ ఉద్యోగులు ఇష్టంతో చేయాలని అన్నారు. మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనల అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైపిఎం వంశీధర్ పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# యువతకు స్ఫూర్తి మాజీ మంత్రి కెటిఆర్

## - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## - ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

యువతకు స్ఫూర్తి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మాజీ మంత్రి కెటిఆర్‌జన్మదిన వేడుకలను రామగుండం నియోజక వర్గంలో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు బుధవారం నిర్వహించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన మేము సైతం కెటిఆర్ అన్న



బాటలో కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో, డివిజన్‌లో కెటిఆర్ జన్మదిన వేడుకలను చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చందర్ శ్రీ ధర్మ శాస్త్ర నిత్య అన్నదాన వేదికలో అన్నదానం చేశారు. ఆశ్రమాల్లో చద్దర్ల పంపిణీ చేశారు. ప్రధాన కూడళ్లలో కేక్ కట్ చేశారు. స్థానిక తిలక్ నగర్‌లో పారిశుద్ధ్య కార్మికుల మధ్య జన్మదిన వేడుకలను కట్ చేశారు. ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర కేక్ కట్ చేసి, మాజీ మంత్రి కెటిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, బిఆర్ఎస్ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, చల్లా రవీందర్ రెడ్డి, చెలకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, నారాయణదాసు మారుతి, బొడ్డు రవీందర్, అడప శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, ముద్దసాని సంధ్యారెడ్డి, సట్టు శ్రీనివాస్, కిరణ్ జీ, కోడి రామకృష్ణ, రాజేష్, ఓదెలు, కనకరాజు, వెంకటేష్ తదితరులున్నారు.

# పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుని అక్రమ అరెస్ట్ సరికాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ సన్నీ తీవ్రంగా ఖండించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరితే అక్రమంగా అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ రేవంత్ రెడ్డ ప్రభుత్వం కూడా విద్యా రంగం పట్ల, సరైన ప్రణాళిక లేకపోవడంతోనే ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిని కూడా నియమించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పాఠ్య పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు కూడా అందలేదని, విద్యార్థుల హక్కులకై, విద్యాభివృద్ధికై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని అడిగితే పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేయిస్తారా అని, ఇదేనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా పరిపాలన అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు రాజేష్, బదావత్ గణేష్, బానోత్ కళ్యాణ్, బదావత్ రాజేష్ నాయక్ తదితరులున్నారు.



# నూతన మార్కెట్ కమిటి పదవి బాధ్యతల స్వీకరణ



**చొప్పదండి ప్రభాతవార్త:**

జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యులు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు మార్కెట్ కమిటి నూతన చైర్మెన్‌గా కొత్తూరి మహేష్, వైస్‌చైర్మెన్‌గా మునిగాల రాజేందర్, సభ్యులుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్‌కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గొస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి,కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేష్, జాతరగొండ ఒదయ్య, చిలుక సంజీవ్‌లతోపాటు అడ్తిదారుల కోటాలో నుండి యాంసాని సాంబమూర్తి, పట్నూరి కిషన్ పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ సింగిల్‌విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్, మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందుగౌడ్, గుర్రం రమేష్‌గౌడ్, మావురం రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, గుండేటి విజయ్, తాండ్ర వేణుగోపాల్, తోడేటి విద్యాసాగర్, బత్తిని తిరపతి, వడ్లూరి శ్యామ్, బండారి ఆంజనేయులు, జక్కుల జనార్దన్, ఇరుకుల్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

**– రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా**

**– చైర్మెన్ కొత్తూరి మహేష్**

ఆహర్నిషలు శ్రమించే రైతన్నల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని నూతనంగా పదవిబాధ్యతలను స్వీకరించిన మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలను స్వీకరించిన



అనంతరం ప్రబాతవార్తతో మాట్లాడారు. రైతుల అభ్యున్నతి కోసం కృషి చేసే ప్రభుత్వం ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం స్థానిక ప్రజా ప్రతినిదులు కాంగ్రెస్ నాయకులు తన పాలక వర్గం సహకారంతో అన్నదాతలకు అందుబాటులో ఉండి కృషి చేస్తానని అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని మార్కెట్‌లోనే క్రయ విక్రయాలు జరుపుకుని ఆర్థికంగా ఎదుగాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని అన్నారు. అందరి సహాకారంతో అభివృద్ది చేస్తానని తెలిపారు.

# అంగన్‌వాడి సేవలకు వెలకట్టలేం

**చొప్పదండి ప్రభాతవార్త:**

ఐసిడిఎస్ ఆద్వర్యంలో అంగన్‌వాడి ఉపాధ్యాయునిలుగా విధులు నిర్వర్తిస్తున్న వారి సేవలను వెల కట్టలేమని పలువురు అంగన్‌వాడి ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అంగన్‌వాడి ఉపాధ్యాయు నిలు గుర్రం సరోజన, ఎన్. వినయశీల, సి. విజయలక్ష్మి, కల్లెపల్లి గంగమ్మలు, 65 సంవత్సరాలు నిండిన సందర్బంగా పదవి విరమణ చేయగా వారిని గాందీనగర్ అంగన్‌వాడి కేంద్రంలో ఘనంగా సన్మానించి వారు అందించిన సేవలను కొనియాడారు. 35 సంవత్సరాలుగా తల్లిబిడ్డల సంక్షేమం కోసం అందించిన సేవలను హర్షించారు. అంతేకాకుండా ప్రభుత్వం నిర్వహించిన ఇతర కార్యక్రమాలలో కూడా చేదోడువాదోడుగా ఉండి అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాధ్యాయులు కదారి దేవమని, దండె మల్లిశ్వరి, పిట్టల కొమల, సుజాత, సునిత,



గొలిపెల్లి లలిత, సులోచన, ఆయాలు గుండేటి లావణ్య, కల్లెం లక్ష్మి, సంబోజిలక్ష్మి, పలువురు అంగన్‌వాడి ఉపాధ్యాయులు ఆయాలు పాల్గొన్నారు.

# అగర్ బత్తిల తయారిపై వృత్తి నైపుణ్యాల శిక్షణ

**గంగాధర ప్రభాతవార్త.**



జిల్లా గ్రామీణఅభివృద్ది సంస్థ,కరీంనగర్ స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా గ్రామీణాస్వంయం ఉపాది శిక్షణ సంస్థ ఆద్వర్యంలో అగర్‌బత్తీల తయారిపై వృత్తి నైపుణ్య శిక్షణ బుధశవారం నుండి మండలపరిషత్ కార్యాయలంలో ప్రారంభం అయిందని మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము తెలిపారు. జిలాల్లలోని ఉపాధిహామి పథకంలో వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న కుటుంబాలలోని నిరుద్యోగ యువతి,యువకులకు వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇచ్చి వారికి స్వంయం ఉపాది అవకాశాలు కల్పించుట కొరకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు.ఇందులో బాగంగా గంగాధర మండలంఒని ఉపాధి హామి పథకంలో వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న 35 మందికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.శిక్షణ కాలంలో అన్ని రకాల అగర్‌బత్తిల తయారిపై శిక్షణ ఇస్తారన్నారు.ఇట్టి వారికి శిక్షణ కాలంలో వేజ్‌లాస్ కింద 3వందలు చెల్లిస్తారని అన్నారు. ఉచిత బోజనం యూనిఫాం, స్టేషనరీ, ఇస్తారన్నారు. ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపివో జనార్ధన్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఇటిఐ డైరెక్టర్ సంపత్, జాబ్స్ జిల్లా మేనేజర్ బార్గవ్,ఎపివో లోకేశ్వరీ,ట్రైనర్ తిరుపతి, నాగశ్రీ, అనుషా, రమేష్‌లు పాల్గొన్నారు

# కుర్చి కాపాడుకోవడానికే బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు నిధులు

**– కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్**



**చొప్పదండి ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుర్చి కాపాడుకోవడానికే బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వర్షాన్ని కురిపించి తెలంగాణకు మొండిచెయి చూపించారని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో బిజేపి ఎంపిలు వారి అసమర్ధతను చాటుకున్నారని ఆరోపించారు. తెలంగాణ బిజేపి ఎంపిలు నిధులు తేకుంటే వారి పదవులకు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు బిజేపిని చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌కు పట్టం కడుతారని అన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై బదిలయిన ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 14 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో నేడు 90 మంది విద్యార్థులను చేర్పించి మంచి బోధన అందించి ఉపాధ్యాయులు బదిలీ మరియు పదోన్నతిపై వెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు దాసరి శ్రీధర్, పాశం భాస్కర్, గోల్కొండ శ్రీధర్, సీనియర్ ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, తాడూరి సంపత్‌కుమార్, మారేపల్లి రాజు, గుడికాడి కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీరా కవిత, జడల విజయశ్రీలతో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

**– మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ**



**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు అన్నారు. ఈ మేరకు వన మహోత్సవంలో భాగంగా చొప్పదండి పట్టణ ప్రగతిలో గుమ్లాపూర్ రోడ్డు వెంబడి మొక్కలు నాటి వారు మాట్లాడారు. మొక్కలు నాటడం వలన మానవ మనుగడ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్, వడ్లూరి గంగరాజు, కొత్తూరి మహేష్, మున్సిపల్ సిబ్బంది మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు, వార్డు ఆఫీసర్లు నాయకులు మహేశునిమల్లేశం, కొత్తూరి నరేష్, పెరుమాండ్ల గంగయ్య, నలుమాచు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**చొప్పదండి ప్రభాతవార్త :**



చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషాదారణలతో అమ్మవారు పోతురాజుల సాంస్కృతి సాంప్రదాయమైన దుస్తులు దరించి నృత్యాలతో ర్యాలీతో ఊరేగింపుతో పాఠశాల నుండి పోచమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, ప్రిన్సిపాల్ లింగారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జేట్

**చొప్పదండి ప్రభాతవార్త:**



కేంద్రంలో మోడి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి రాగానే కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మల సీతారమాన్ పార్లమెంట్‌లో బడ్జెట్ పెట్టారని ఈ బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజుగా చేసేలా బడ్జెట్ ఉందని అన్నారు. మోడి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీఠ వేసిన ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. ఈ బడ్జెట్‌ను దేశ ప్రజలు స్వీకరిస్తున్నారని తెలిపారు.

# వేములవాడ వార్త

# ఆంధ్రకు నిధుల వరద... తెలంగాణపై బురద

**- బండి సంజయ్ రాజీనామా చేయాలి**

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి**

వేములవాడ, ప్రభాతవార్త.

కేంద్రంలోని బిజెపి ప్రవేశం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వివక్షపూరితంగా ఉందని, ఆంధ్రకు నిధుల వరద పారించారని... తెలంగాణపై బురద జల్లారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి అన్నారు. వేములవాడ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ, ఆర్థిక వాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు కేవలం ఆంధ్రప్రదేశ్, బీహార్‌లు మాత్రమే కనిపించాయా అని వారు అన్నారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారించి, తెలంగాణప బురద చల్లారని విమర్శించారు. తెలుగు కోడలు నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యమని అన్నారు. రూ. 48లక్షల 21వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం అన్యాయమని అన్నారు. తెలంగాణ ఊసేలేదని, అసలు మొత్తం బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో విఫలమైన



తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి క ా ం గా య ం ల కొమురయ్య, బిసి సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, బిసి సెల్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి అంబాటి చంద్రశేఖర్, పట్టణ కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు నేరెళ్ల శ్రీదర్ గౌడ్, పట్టణ కార్యదర్శి గంటల ప్రకాష్, దాడి మల్లేశం, మాజీ ధర్మకర్త అరుణ్‌తేజ చారి, నాయ కులు కుతాడి రాజేశం, ఖమ్మం గణేష్, పబ్బ శ్రీనాథ్, చింతకింది లత, గడ్డం రేణుక, పోతుగంటి వెంకన్న, ఆడగట్ల అనిత, పల్లకొండ అమర్, నాగుల మహేష్, ఇన్నారం సాగర్, మహదేవుని అంజయ్య తదితరులున్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజమే

**- తహశీల్దార్ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి ఆర్ఐగా పని చేసిన రవి కరీంనగర్ జిల్లాకు



బదిలీపై వెళ్లగా తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ చందుర్తి ఆర్ఐగా రవి మూడు సంవత్సరాల పాటు అంకిత భావంతో పని చేసే ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఉద్యోగి పని చేసే చోట మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తే ప్రజల్లో ఎప్పటికీ నిలిచిఓతారని అన్నారు. బదిలీ అయిన ఆర్ఐ రవిని తహశీల్దార్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శాలువా కప్పిమెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల బిక్షాటన

చందుర్తి, ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం బిక్షాటన చేశారు. గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు మల్యాల నర్సయ్య ఆధ్వర్యంలో కార్మికులు చందుర్తి మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలను వెంటనే ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే తప్ప నెరవేర్చడం లేదని అన్నారు. వెంటనే ఈ సమస్యలన్ని పరిష్కరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## చందుర్తిలో కెటిఆర్ జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ కెటిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కెటిఆర్ నేతృత్వంలో ఐటి రంగం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, నాయకులు ఈర్లపల్లి రాజు, బత్తుల కమలాకర్, ఏనుగుల శ్రీనివాస్, బైరగోని రమేష్, లింగంపల్లి కరుణాకర్, బాల్ రెడ్డి, కొండ లక్ష్మణ్, లింగాల మల్లయ్య, గంగాధర్, పెగ్గర్ల రమేష్ రావు, మొగిలి రవి, బొడిగ అనిల్, ఏనుగుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఎన్గల్ ఉపాధ్యాయుడిని సన్మానించిన జిల్లా విద్యాధికారి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పని చేస్తున్న వీరగోని చైతన్య గౌడ్ ఇటీవల ఉస్మానియా యూనివర్శిటీ నుంచి సంస్కృత విభాగంలో పిహెచ్‌డి పట్టా సాధించి డాక్టరేట్ పొందడం పట్ల జిల్లా విద్యాధికారి ఎలిమినేటి రమేష్ కుమార్ చైతన్య గౌడ్‌ను సిరిసిల్లలోని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీతారాణి, ఉపాధ్యాయులు నరేందర్, లక్ష్మినారాయణ, కృష్ణ చైతన్య, కవిత, ఉదయ భాస్కర్ తదితరులున్నారు.



## బాధిత కుటుంబాలకు సెస్ మాజీ చైర్మన్ పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత



కుటుంబాలను సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ బుధవారం పరామర్శించారు. బంటు ఆనంద్, లక్కే ఎల్లయ్యల కుటుంబ సభ్యులను కలిసి వారికి 5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రమాదంలో గాయపడ్డ ఎల్లా రమేష్‌కు కూడా ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న కట్కూరి లచ్చయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ రావు, ఈసరి శ్రీనివాస్, మాదం బాబు, పాటి సుధాకర్, దుర్శెట్టి రాజు, జాల గంగాధర్, తిరుపతి, పొంచెట్టి తిరుమల్, లోకోజు సతీష్, పత్తిపాక శ్రీనివాస్, లక్క సాయి తదితరులున్నారు.

## రైతు భరోసా ఇవ్వకుండా రుణమాఫీ స్థానిక ఎన్నికల కోసమే

**ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని పిలుపు**

**బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

చిగురుమామిడి, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యవసాయ పెట్టుబడుల కోసం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా రైతు భరోసా గత ప్రభుత్వం ఇచ్చిన సాయం కంటే పెంచి ఎక్కువ ఇస్తామని ప్రగాల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, నేడు ఒక్క రుణమాఫీ మాత్రమే ఇచ్చి రైతు భరోసాను ఇవ్వకుండా రైతులను నమ్మించి మోసం చేసిందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ విధంగా నాటకం ఆడుతుందని భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో బుధవారం రోజున బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ బడ్జెట్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, బడ్జెట్లో వివిధ రంగాలకు కెటాయించిన పద్దులతో భారతదేశ ముఖచిత్రం మరింతగా మారిపోయి ప్రపంచంలోనే బలమైన మూడవ ఆర్థిక దేశంగా అవతరించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను బీజేపీ కార్యకర్తలు నిరంతరం ప్రజలకు వివరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, నాయకులు అచ్చ రవీందర్, మంజ చంద్రయ్య, గరదాస్ సతీష్, కంది శంకర్, గునుకుల ముధసూదన్‌రెడ్డి, బండి ఆదిరెడ్డి, కాశవేని రమేష్, భీమాల లక్ష్మణ్, కొంకట లక్ష్మన్, రఘు, ముత్తయ్య, పోచయ్య, సంపత్, పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ రెవెన్యూ ఉద్యోగి వహిద్ అక్రమాలపై విచారణ జరపాలని తహశీల్దార్‌కు ఫిర్యాదు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా దీర్ఘకాలం పనిచేసి రిటైర్ అయిన అబ్దుల్ వహిద్ అక్రమాలపై విచారణ చేపట్టాలని బుధవారం స్థానిక తహశీల్దార్‌కు మహ్మద్ సుభాన్ ఖురేషి, ఇర్ఫాన్



ఖురేషిలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అబ్దుల్ వహిద్, మెట్‌పల్లి రెవెన్యూ కార్యాలయంలోనే దాదాపు ముప్పై ఏళ్ళకు పైగా పనిచేయడం వల్ల భూరికార్డులు మరియు పహానీలపై పట్టు సాధించి, ఇష్టారాజ్యంగా రికార్డుల్ని తారుమారు చేశారని ఆరోపించారు. పట్టణంలో కొంత మంది భూకబ్జా దారులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కూడా కుమ్మక్కై పహానీ మరియు ఆర్వోఆర్ రికార్డుల్లో అక్రమంగా మార్పులు, చేర్పులు చేశారన్నారు. రిటైర్మెంట్ అయిన తరువాత కూడా అదే రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగంలో తాత్కాలిక ఉద్యోగిగా చేరి కూడా అనేక భూమి రికార్డుల్ని, పహానీ రికార్డుల్ని తారుమారు చేసిన అబ్దుల్ వహిద్ అక్రమాలపై విచారణ చేపట్టాలని తహశీల్దార్‌ను కోరినట్లు వారు తెలిపారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల కాలుకు



గాయం అయ్యి విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపీపీ నేరేళ్ళ దేవేందర్‌ను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై దేవేందర్‌ను అడిగి తెలుసుకుని పలు జాగ్రత్తలు సూచించారు. ఆయనతో పాటు మల్లాపూర్ మాజీ జడ్పిటిసి జలపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్కిడి నర్సక్క, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

మండలంలోని బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్మికులు బుధవారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికులు కంపెనీ ఆవరణలో జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించారు. కేటీఆర్ దీర్ఘాయుష్షును ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేశారు. కేటీఆర్ నాయకత్వంలో రానున్న రోజుల్లో మండలంలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బత్తిని సతీష్, తీగల తిరుపతి, సాధిక్ భాషా, సది, వేల్పుల సంపత్, ముత్యం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా



వద్ద మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ మాట్లాడుతూ... కేటీఆర్ మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, నాయకులు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఎమిరెడ్డి మల్లారెడ్డి, చిందం రమేష్, ముద్దం రవీందర్, భీమనాథుని రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు కానుకగా ఇంటి నిర్మాణం

పాలకుర్తి, ప్రభాత వార్త:

కేటీఆర్ పుట్టినరోజు కానుకగా ఓ నిరుపేదకు ఇల్లు నిర్మించేందుకు టిఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి ఈ



కార్యక్రమానికి నాంది పలికారు. వివరాలలోకి వెళితే పాలకుర్తి మండలం జయ్యారం గ్రామానికి చెందిన తాళ్ళ తిరుపతి పద్మ దంపతుల ఇల్లు గత సంవత్సర క్రితం కూలిపోయింది. దీంతో ఆ దంపతులు ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ కూలిన గోడల్లో కొంత ఆవాసాన్ని ఏర్పాటు చేసుకోని ఉంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక టిఆర్ఎస్ నాయకులు చింతకింది సత్యనారాయణ, గాజుల ప్రసాద్ కౌశిక హరి దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఆయన పెద్ద మనసుతో ఇంటి నిర్మాణానికి హామీ ఇచ్చారు. కౌశికహరి ఇటీవల తిరుపతి ఇంటిని పరిశీలించి ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఇందులో భాగంగానే బుధవారం తిరుపతి ఇంటికి వెళ్ళి 50వేల రూపాయల నగదుతో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. కేటీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ సత్కారాన్ని చేపట్టినట్లు కౌశిక హరి పేర్కొన్నారు. కేటీఆర్ పుట్టినరోజు ఓ నిరుపేదకు ఆవాసం కల్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా కార్యక్రమానికి హజరైన కౌన్సిలర్ కౌశిక లత పేర్కొన్నారు. తిరుపతి దంపతులకు ఇంటి నిర్మాణానికి ముందుకు రావడం పట్ల కౌశిక హరి దంపతులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు శ్రీనివాస్, బత్తిని సతీష్, మద్దికుంట శంకర్, మాజీ సర్పంచ్ చింతకింది సత్యనారాయణ, ఉప సర్పంచ్ గాజుల ప్రసాద్, పున్నం సాగర్, మదన్ రావు, మాదాసు శ్రీనివాస్, తీగల తిరుపతి, నిమ్మ రాజుల రవి, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకలలో ఏనుగు మనోహార్ రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలో శ్రీ రేణుక మాత గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ బద్ది పోచమ్మ బోనాల వేడుకలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి, అధ్యక్షులు పొన్నం రవి చంద్ర గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్, నారాయణ గౌడ్, మురళీ గౌడ్, రాము గౌడ్, మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### -- రాజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు

### -- కేక్ కట్ చేసి సంబరాలు చేసిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామికి కోడె మొక్కు చెల్లించుకోని



అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడలోని చల్మెడ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ లక్ష్మి నరసింహ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఆయనకు వేములవాడ రాజన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండి, వారి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి, రాఘవ రెడ్డి, పొలాస నరేందర్ లు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరెళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రాజన్న స్వామిని వేడుకున్నారు. ఈ వేడుకల్లో ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్, బిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమలాపూర్ లో వైద్య సౌకర్యాల పై మండల ప్రత్యేక అధికారి తనిఖీలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో కమలాపూర్ మండల ప్రత్యేక అధికారి శ్రీరాం రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. సందర్శన సమయంలో శ్రీరామ్ రెడ్డి వార్డులోని రోగులతో నేరుగా సంభాషించారు. వైద్యుల నుండి వారికి అందుతున్న వైద్య సంరక్షణ, శ్రద్ధ గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉన్న సమయంలో మెరుగైన వైద్య సదుపాయాలను అందించాల్సిన అవసరాన్ని కూడా ఆయన చెప్పారు. ఈ తనిఖీకి ప్రముఖ వైద్య అధికారులు మెడికల్ సూపరిండెంట్ నరేష్, మెడికల్ ఆఫీసర్ నాగరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్



పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి హాజరై జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఐటి రంగాన్ని దేశంలో అగ్ర భాగాన నిలబెట్టిన ఘనత మాజీ మంత్రి కెటిఆర్‌కే దక్కుతుందని అన్నారు. మున్సిపల్, పట్టణ విభాగంలో అనేక మార్పులు, చేర్పులు చేసి విధానంలో సరళీకృతం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలోనే ప్రముఖ నాయకునిగా కెటిఆర్ వెలుగొందాలని ఆకాంక్షించారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, కౌన్సెలర్లు పస్తెం హనుమంతు, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సురేష్ బాబు, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు రమీం, జావిద్, పట్టణ నాయకులు వెన్నం రవి, వాసు, పల్లె మధు, కమటం శ్రీధర్, లవన్ కుమార్, నాగరాజు, అఖిల్, ముబాషీర్, శ్రీనివాస్, కర్రె దేవేందర్ రెడ్డి, మహేష్ తదితరులున్నారు.

## ఈ నెల 28న శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల ఉత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్ సమీపంలోని




శ్రీ కట్ట మైసమ్మ తల్లికి బోనాల జాతర ఉత్సవం ఈ నెల 28వ తేదీ ఆదివారం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ అభివృద్ధి సలహాదారులు కొండపాక శ్రీనివాసాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కట్ట మైసమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పాల్గొని, తల్లి శుభ ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, బొడ్డుపల్లి అశోక్, బొడ్డుపల్లి లక్ష్మణ్, రాచమల్ల సతీష్, కంది మహేష్ తదితరులున్నారు.

## తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపిన నాయకుడు కెటిఆర్

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపిన ఘనత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్‌దేనని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను టిబిజికెఎస్ ఆర్జీ 2 కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్



చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పిలుపు మేరకు ఉన్నత ఉద్యోగం వదిలి రాష్ట్ర సాధనలో చురుగ్గా ఉద్యమాలు చేస్తూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతూ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలిపారని అన్నారు. మాజీ మంత్రి కెటిఆర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేతి చంద్రయ్య, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, బేతి రవితేజ, దాసరి శ్రీనివాస్, మర్కు నరేష్, లింగారెడ్డి, జాడి వెంకన్న, నత్ర రాజిరెడ్డి, వెంకటేష్, మనోజ్, అమ్మగోని శ్రీనివాస్, బంగారు వెంకటేష్, శేఖర్, రవి, రాజేశం, రమేష్, చౌడ శ్రీనివాస్, రాకేష్, అశోక్ తదితరులున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఐటీ శాఖ మంత్రిగా ఎన్నో ఐటీ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకువచ్చిన యూత్ ఐకాన్ కల్వకుంట్ల తారక రామారావు అని ఎలిగేడు మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలో అన్నారు. బుధవారం కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ శాఖ మంత్రిగా దేశ విదేశాలు పర్యటించి ఐటీ పరిశ్రమలను సాధించి ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ దే అన్నారు. కేటీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజకొమురయ్య, న్యాతరి పోచయ్య, బాసంపెల్లి వినోద్, బాపయ్య ,సాయి, పవన్ ,సమ్మయ్య, పొన్నాల అనిల్, కనకయ్య, సత్యం, రవి, తిరుపతి, అంజయ్య, మహేందం, శ్రీను, కుమార్, వెంకటయ్యలు, బద్దం తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రాష్ట్ర నేత కౌశిక హరి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ రాష్ట్ర నేత కౌశిక హరి ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని పట్టణంతోపాటు రామగుండం, పాలకుర్తి మండలాల్లో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి



పంచారు. అనంతరం మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో కెటిఆర్ ఐటి, పురపాలక శాఖ మంత్రిగా సమర్థవంతంగా పని చేసి, ఎన్నో సంక్షేమ పథకాలతోపాటు తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని గుర్తింపును తెచ్చుకున్న నాయకుడని అన్నారు. కెటిఆర్ జన్మదినం సందర్భంగా పేదలకు కార్మికులకు అన్నదానం, రెయిన్ కోట్‌లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కెటిఆర్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, రానున్న రోజల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశిక లతతోపాటు నాయకులు మద్దికుంట శంకర్, దారంగుల కుమార్, కుక్క గంగా ప్రసాద్, నిమ్మ రాజుల రవి, మాడిశెట్టి రవి, గడపురం కల్యాణ్, డాక్టర్ ముస్తాఫా, సిరంశెట్టి శ్రీనివాస్, సబ్బు శంకర్, జరుపుల శ్రీనివాస్, బోనగిరి కుమార్, శెట్టి రాజశేఖర్, శంకర్, ఉప్పు సాయి, గంగారాం, దారంగుల చరణ్, మహేష్ తదితరులున్నారు.

## కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను స్క్రాప్‌కు పంపండి

**- కండిషన్‌లో ఉన్న బస్సులు మాత్రమే ఆర్టీసీలో నడపండి**

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను స్క్రాప్‌కు పంపాలని, కండిషనల్‌లో ఉన్న బస్సులను మాత్రమే ఆర్టీలో నడపాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో రెండవ రోజుల పాల్గొని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేరుకునే సందర్భంలో తరుచూగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రామగుండం నియోజక వర్గంలోనే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రమంతటా కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను స్క్రాప్‌కు పంపాలని, ఫిట్నెస్‌తో ఉన్న బస్సులను మాత్రమే రోడ్లపై తిప్పాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కొంత అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థలక సంబంధించి స్కూల్స్, కాలేజీ బస్సులకు సరైన ధ్రువపత్రాలు ఉంటనే రోడ్లపై తిరగనివ్వాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, జీవనోపాధి కోసం ఆటో నడిపించుకునే వారిని ఇబ్బందులు పెట్టే కంటే బడా సంస్థలకు సంబంధించిన బస్సులపై దృష్టి పెట్టి, విద్యార్థులను ప్రమాదాల నుంచి కాపాడాలని రవాణా శాఖ మంత్రి సభలో కోరారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంలో బి పవర్ హౌస్ విద్యుత్ కేంద్రంతోపాటు పలు పరిశ్రమలు నెలకొల్పాలని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాల లభిస్తాయని పలు విషయాలపై ప్రసంగించారు.



## ఆర్ఎంపిల అసోసియేషన్ సభ్యులతో సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆర్ఎంపిల అసోసియేషన్ సభ్యులతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ఎంపిలు వారి పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని, క్లీనిక్ లేదా ఆసుపత్రి సైన్ బోర్డు పెట్టకూడదని, మెడికల్ షాపులు, ల్యాబ్‌లు నిర్వహించరాదని, ప్రిస్క్రిప్షన్ వాడరాదని, ఐవి ఫ్లూయిడ్స్ పెట్టకూడదని, యాంటి బయాటిక్స్ లాంటివి మందులు ఇవ్వకూడదని ఆదేశించారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డాక్టర్ కెవి సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు టి.శ్రీనివాసమూర్తి, ఇతర సభ్యులు ఎస్.రవీందర్ రెడ్డి, ఎ.కనకయ్య, టి.శంకర్, ఎం.సదానందం, కెవి చారి పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న గ్రామ కార్యదర్శికి సన్మానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని లొత్తునూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నక్క మహేష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా సన్మానం చేసిన గ్రామస్తులు.సుదీర్ఘ కాలంగా పనిచేసి బదిలీపై వెళ్తున్న పంచాయితీ కార్యదర్శిని గ్రామ



నాయకులు ముందుగా పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గ్రామ పరిశుభ్రత,పరిరక్షణలో ఎనలేని సేవలందించారన్నారు.అన్ని వర్గాల ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తించారని ఈ సందర్భంగా కొనియాడారు.కరోనా కష్టకాలంలో ఎంతో చాక చక్యంగా వ్యవహరిస్తూ ప్రజలు కరోనా మహమ్మారి బారిన పడకుండా విశిష్ట సేవలందించి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచులు గుంటుకుల మహేశ్వరి,బోనాల రత్నయ్య,చిరుత తిరుపతి,మాజీ వార్డు మెంబర్ ఆకుల రాజుగౌడ్,రేగొండ సత్యనారాయణ,పొన్నం స్వామి,లక్కం రవి,పి.సత్యం, ఎన్.లక్ష్మీకాంతం, గుంటుకుల కొండయ్య,పి.లక్ష్మణ్,తదితరులున్నారు.

## విధులకు రాకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్న తిప్పన్నపేట ఎఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తిప్పన్నపేట వైద్య ఉపకేంద్రం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎం మమత గత కొంత కాలంగా విధులకు రావడం లేదని తిప్పన్నపేట గ్రామ అధ్యక్షులు చింతకుంట గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో




పేర్కొన్నారు.ఈ సందర్భంగా గంగాధర మాట్లాడుతూ పరిసర గ్రామాల ప్రజలు జ్వరాలతో బాధపడితే చూసి తిప్పన్నపేట అంబేద్కర్ సంఘ నాయకులు జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు అయిన కాయితి శంకర్‌కు మేము సమాచారం ఇవ్వడంతో ఇక్కడికి రావడం జరిగింది.ఆమె విధులు సరిగా నిర్వహించడం లేదని అధికారులకు తెలుపడంతో డ్యూటీకి రాకుండా ఉన్న ఆమె తమ తప్పును కప్పి పుచ్చుకోవడానికి కాయితి శంకర్‌పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మమతను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిప్పన్నపేట గ్రామ అధ్యక్షుడు చింతకుంట గంగాధర్,మాదిరి రమేష్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మున్సిపల్ టిపిఎస్ తేజస్వినికి సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అధికారిని తేజస్విని కరీంనగర్‌కు బదిలీపై వెళ్లగా ఇన్ని రోజులు జగిత్యాల మున్సిపాలిటీలో సేవలు అందించినందున బుధవారం వారిని సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌లు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కౌన్సిలర్స్ గుగ్గిల్ల హరీష్,చుక్క నవీన్ పాల్గొన్నారు.

## కమలాపూర్ పెద్ద చెరువును పరిశీలించిన ఎంపిడివో బాబు, ఇరిగేషన్ ఇంజనీర్ అనిల్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:

మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, ఇరిగేషన్ ఇంజనీర్ అనిల్ రెడ్డితో సంయుక్తంగా కమలాపూర్ పెద్ద చెరువును పరిశీలించారు. పెద్ద చెరువుకు సంబంధించిన కట్ట బలోపేతం గానే ఉందని నిర్ధారించారు.



తదనంతరం చెరువు మత్తడి దగ్గర పడిన గండిని పరిశీలించి ఈ గండికి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మత్తులు చేయుటకు గాను 27 లక్షల రూపాయలతో అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, అనుమతులు వచ్చిన వెంటనే యుద్ధ ప్రాదిపదికన ఆ పనులు పూర్తి చేయుటకు సిద్ధంగా ఇరిగేషన్ అధికారులు ఉన్నారని, అప్పటి వరకు ఇసుక సంచులతో ఈ గండిని తాత్కాలికంగా పూడ్చి వేస్తామని ఇరిగేషన్ అధికారి అనిల్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతానికి పెద్ద చెరువుకు సంబంధించి ఎలాంటి ముప్పు లేదని, చెరువు మత్తడి దగ్గర పడిన గండిని త్వరితగతిన పూర్తి చేయుటకు ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని ఎంపిడివో బాబు తెలిపారు. అదే విధంగా హుజురాబాద్, చిన్న పాపయ్యపల్లి మొదలగు పై ప్రాంతాల నుండి పెద్ద చెరువుకు వెళ్ళేటువంటి నీటిలో ఎక్కువ భాగాన్ని ఉప్పల్ పెద్ద చెరువుకు పోయేటట్టుగా చేయడం జరిగిందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు

## నూతన ఎంపిడివో కృష్ణ ప్రసాద్ కి సన్మానం

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల నూతన ఎంపిడివో గా కృష్ణ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండల పరిషత్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో ను సాదరంగా ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నూతనంగా బాధ్యతలు స్వీకరణ సందర్భంగా మండలంలోని ప్రజలకు, ప్రతి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేస్తూ శంకరపట్నం మండల ప్రజలకు బాధ్యతలు స్వీకరించినందున మండల ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో బషీరుద్దీన్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సదాశివ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నేత్రదాత ఆకుల సాంబయ్య సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల గ్రామానికి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి కీ.శే. ఆకుల సాంబయ్య నేత్రదానం చేసిన సందర్భంగా ఓదెల ఫంక్షన్ హాల్ లో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించి వచ్చిన బంధుమిత్రులకు నేత్ర అవయవ, శరీర దానాలపై రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెయస్ వాసు అవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓదెల ఎమ్మార్వో యక్కన్న, డిప్యూటి ఎమ్మార్వో లు హాజరై మాట్లాడుతూ... నేత్రదాత కుమారుడు ఓదెల సర్పంచ్ గా ఉన్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ 170 పైగా నేత్రదానాలకు ప్రోత్సహించడంతో పాటు తండ్రి సాంబయ్య నేత్రదానం చేయడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అలాగే సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను కుటుంబ సభ్యులకు అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య మాజీ సర్పంచ్ ఆకుల ఉదయాదేవి, కుమారుడు సంజయ్(కరీంనగర్ ఎంపిడివో) కోడలు రమ, కుమారుడు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, పృథ్వీరాజ్, నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, క్యాతం మల్లేశం, అల్లం సతీష్, డాక్టర్ వెంకటేశ్వర్లు, సంతోష్, బైరి వినోద్ అభినందనలు, ధన్యవాదములు తెలిపారు

## నేత్రదానంతో ఇద్దరికి చూపు

### -- చిరంజీవి చూపు సజీవం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల గ్రామానికి చెందిన బుస్సారపు చిరంజీవి (35) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానంపై అవగాహన కల్పించగా సహకరించిన భూసారపు రాజు ఒప్పుకోవడంతో కరీంనగర్ ఎల్‌విపి టెక్నిషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్‌విపి ఐ బ్యాంక్ పంపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లిదండ్రులు భారత, కనకయ్య, భార్య దివ్య, కూతుర్లు శరణ్యం, అరణ్య లకు పాల్గొన్న క్యాతం మల్లేశం, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, సంతోష్ శ్రద్ధాంజలి ఘటించి అభినందనలు తెలిపారు. అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, పృథ్వీరాజ్, నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధుమిత్రులు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

### - బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో బిసి డిక్లరేషన్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు పరచాలని, వెంటనే బిసి డిక్లరేషన్ అమలు చేయాలని, లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేరుగు హన్మంతు గౌడ్, క్యాతం వెంకట రమణ, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమన్న, కోడూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్, పిడుగు కృష్ణ, జక్కుల నరహరి, అందె రాజ్‌కుమార్, జక్కుల ప్రవీణ్, పద్మ, మనోహర, అలకుంట మహేష్, గోగుల రమేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

**జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలో బుధవారం తెల్లవారు జామున పారిశుద్ధ్య కార్మికుల హాజరు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్



పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటామని,పట్టణంలో పారిశుద్ధ్య పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా విధులు నిర్వహించాలని కార్మికులకు సూచించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను చైర్‌పర్సన్ పరిశీలించారు.కార్మికుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.వార్డులో కార్మికుల కొరత లేకుండా చూడాలని కార్మికుల కొరత ఉంటే తెలుపాలన్నారు.తడి చెత్త,పొడి చెత్త ప్లాస్టిక్‌ను ఎలా సేకరిస్తున్నారని మున్సిపల్ కార్మికురాలిని అడిగి తెలుసుకున్నారు.తడి చెత్త పొడి చెత్త ప్లాస్టిక్‌ను వేరువేరుగా మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించి వాహనాల్లో వేయాలని సూచిం చారు.పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.వారి వెంట మున్సిపల్ అధికారులు,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజక సంఘం అధ్యక్షుడికి సన్మానం

**గొల్లపల్లి,(ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండల కేంద్రంలో రజక సంఘం నూతన అధ్యక్షుడికి ఎన్నిక



జరగగా గెలుపొందిన సత్యంను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు. గొల్లపల్లి మండల కేంద్రంలో జరిగిన పట్టణ రజక సంఘం ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా గెలిచిన కలకోట సత్యంను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘానికి సేవ చేసే అవకాశం రావడం అదృష్టం అని సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ కమ్మ కొమురయ్య,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలేందర్, బాబు జగ్జీవన్‌రావు సంఘ అధ్యక్షుడు తాండ్రి కిరణ్ పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో అభిషేకం

**ధర్మపురి,(ప్రభాతవార్త :**

సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో బుధవారం వేద పండితులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉపనిషత్‌లతో అభిషేకం నిర్వహించారు.అలాగే హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు.



## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**బీర్‌పూర్,(ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తొలి ఐటీ శాఖ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదినం



సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మళ్లీతెలంగాణ ప్రజానీకానికి మంచి సేవలు అందించాలని కేక్‌కట్ చేసి పళ్ల పంపిణీ చేసి బీర్‌పూర్ మండల ప్రజల తరపున బిఆర్ఎస్ కార్యకర్తలు తరపును శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కొలుముల రమణ,చిన్న కొల్వాయి మాజీ సర్పంచ్ చిత్రం రవీందర్,తుంగూర్ మాజీ సర్పంచ్ శీలం లింగన్న,శిరోమణి టిఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షులు గడ్డమీద రామచంద్రం,ఆకినపల్లి సిద్ధు,భైరవేణి శ్రీనివాస్,తొడపం మల్క్,ఉయ్యాల రాజశేఖర్,సదాల సంజీవ్,తుమ్మ అంబారావు,చిత్రం రాజు,కోడూరి ప్రభాకర్,నారపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**భీమారం,(ప్రభాతవార్త :**

భీమారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తెలంగాణ తొలి ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి,టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకొని మిఠాయి పంపకాలు చేశారు.కెటిఆర్ పట్ల వారికున్న అభిమానాన్ని ఆప్యాయతను చాటుకున్నారు.అనంతరం ఉమ్మడి మేడిపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు సత్తిరెడ్డి మాట్లాడుతూ కెటిఆర్ తెలంగాణ కొరకు ప్రజలకు చేసిన పోరాటాలను గుర్తు చేశారు.రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన లాంటి నాయకుడు మనకు లభించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి,హరిచరణ్‌రావు, అజిత్‌రావు,రావు శ్రీనివాస్‌రావు,మాజీ ప్రజా ప్రతినిధులు,అంకం సాగర్,రమేష్‌రెడ్డి,దావనపల్లి అభిలాష్,పల్లి అర్జున్,గంగారెడ్డి, మధుకర్‌రావు,అంగడి ఆనందం,నాంచారి రాజేందర్,సుధవేణి భూమేష్‌గౌడ్,నర్సయ్య,ప్రభాకర్,సురేందర్‌రావు,గంగాధర్,రాజురెడ్డి,గంగారె డ్డి,పించరిరాజేశం,ఘాజీ పాషా,భూమేష్,లక్ష్మీనారాయణ,మండల శాఖ నాయకులు ఆయా గ్రామ శాఖ నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు విజయవంతం చేశారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

**గొల్లపల్లి,(ప్రభాతవార్త :**

నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా గెలిపించిన సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని రజక సంఘ అధ్యక్షుడు కలకోట సత్యం అన్నారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని రజక సంఘ భవనంలో సంఘ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పట్టణ రజక సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా సత్యం గెలుపొందారు. ఈ సందర్భంగా సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



## రుణమాఫీకి పాస్‌బుక్ ప్రమాణికమైన రేషన్‌కార్డు ఎందుకు...?

### ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కొలుముల రమణ

**బీర్‌పూర్,(ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో రైతులకు ప్రజలకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని చెప్పి మాజీ జెడ్పిటిసి కొలుముల రమణ పేర్కొన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ



ప్రకటించిన సందర్భంగా నాయకులు చేస్తున్న హంగామాను చూసి పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ ఎందుకు వర్తించలేదని ప్రశ్నిస్తూ,రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధన పెడితే ప్రతి కుటుంబంలో రైతుకు రుణమాఫీ ఎలా వర్తిస్తుంది అని పేర్కొన్నారు.పాస్ బుక్ ప్రమాణ కమైతే రేషన్‌కార్డు ఎందుకని ప్రభుత్వ తీరును దుయ్య బట్టారు.రుణమాఫీ అంటూ అబద్దాల చెబుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై చేతులెత్తేసిందుకే దారులు ఎత్తుకుంటున్నారని విమర్శిం చారు.రుణమాఫీ విషయమై రైతులను గందరగోళానికి గురిచేయడం తగదని షరతులు లేకుండా రూ.2 లక్షలు వరకు ప్రతి రైతుకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేశారని గుర్తు చేశారు.బీర్‌పూర్ మండలంలో ఒక లక్ష వరకు రుణమాఫీ కాని రైతులు 400 వరకు ఉన్నారని వారంతా నష్టపోతారని రుణమాఫీ విషయంలో ప్రభుత్వం బేషాజాలకు పోకుండా రూపాయలు రెండు లక్షలు ఉన్న రుణాలన్నిటిని పాస్‌బుక్ ప్రమాణికంగా మాఫీ చేయాలని రైతన్నలందరికీ సమ న్యాయం జరగాలని కోరారు. పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరిగినప్పుడే ప్రభుత్వానికి మద్దతుగా పాలాభిషేకాలు మిఠాయిలు పంచుతూ పండుగ చేసుకోవచ్చని తెలిపారు.

## రైతు రుణమాఫీ ఉత్సవాలు

**బీర్‌పూర్,(ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో మొదటి ధఫా రైతులకు ఒక లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు. ఆనందంతో రైతులతో కలిసి పండుగ వాతావరణంలో రైతులకు శుభాకా ంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అండగా నిలబడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటూ రైతు ప్రభుత్వంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రైతు రుణమాఫీ ప్రకటనలో తనవంతుగా కృషి చేసినటువంటి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు బీర్‌పూర్ మండల రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## వేలంపాట ద్వారా మున్సిపల్ కార్యాలయానికి రూ.2.25 లక్షలు ఆదాయం

**ధర్మపురి,(ప్రభాతవార్త :**

ధర్మపురి మున్సిపల్ పరిధిలో పశువుల సంత,వార సంత కోసం బుధవారం నిర్వహించిన వేలంపాట ద్వారా మున్సిపల్ కార్యాలయానికి రూ.2.25 లక్షలు ఆదాయం సమకూరింది.ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఇట్టి బహిరంగ వేలంపాటను నిర్వహించారు.వార సంత హక్కుల కోసం మూటపెల్లి రాజేందర్ అత్యధికంగా రూ.2.15 లక్షలు వేలంపాట పాడగా పశు సంత కోసం బండారి సత్తన్న రూ.15 వేలు వేలంపాట పాడి వేలం హక్కులను దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం వివక్ష... బడ్జెట్ లో గుండు సున్నా...

**ఓదెల, ప్రభాత వార్త:**

తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గుండు సున్నా నిధులు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. ఓదెల మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటులో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని కోట్లాడి సాధించింది నీళ్ళు, నిధులు, నియామకాల కోసమని, కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడం బాధకరమని అన్నారు. అన్ని కోణాల్లో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని, ఏ ఒక్క రంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. విభజన హామీలు, హక్కుగా తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పై ఎలాంటి భరోసా ఇవ్వలేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ ఊసే లేదని, కేవలం కుర్చీ కాపాడుకోవడానికి ఆంధ్ర, బీహార్ ల బడ్జెట్ లాగా ఉందని, తెలంగాణ పై బిజెపి ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్నచూపు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపిలు తెలంగాణకు అన్యాయం జరిగిందని పార్లమెంట్ ఎదుట ధర్నా చేస్తుంటే బిజెపి ఎంపిలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ లో సింగరేణి కార్మికుల గురించి మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుల నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, మాజీ సర్పంచ్ పడాల రాజు, కోట సత్యనారాయణ రెడ్డి, చొప్పరి రాజయ్య, రాపర్తి మల్లేష్, రెడ్డి రజనీకాంత్, వంగ శ్రీనివాస్, గాజుల శివ శంకర్, తీర్థాల రాజారామ్, ముద్దసాని చేరాలు, రాంనేని కుమార్, గంధం మల్లయ్య, మారం తిరుపతి రెడ్డి, బోగే సురేష్, కర్ర లక్ష్మారెడ్డి, గుండవేణి కనుకయ్య, తుమ్మల బాపు, హన్మాంత రావు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## -- జమ్మికుంట సిఐ వరంగంటి రవి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

ప్రజలు సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో



బుధవారం సైబర్ నేరాలు యువత చెడు అలవాట్లు పై అవగాహన నిర్వహించారు. జమ్మికుంట సిఐ వరంగంటి రవి మాట్లాడుతూ.... ప్రజలు సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు వెళ్ళరాదని ఆయన సూచించారు. మైనర్ డ్రైవింగ్, సిసి కెమెరాలు, డ్రగ్స్ మీద తగు సూచనలు చేశారు. కొత్త చట్టాలపై యువతకు అవగాహన కల్పించారు. ప్రయాణికులు ఎల్లవేళలా అజాగ్రత్తగా ఉండకుండా జాగ్రత్త ఉండాలని, చైన్ స్నాచర్ల బారిన పడకుండా, మాయమాటలు చెప్పి బ్యాగులు దొంగతనాలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

మాజీ మంత్రి సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బుధవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని పలు గ్రామాలలో కేక్ కట్‌చేసి టపాసులు పేల్చారు. జన్మదిన వేడుకలలో కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని గోరంటాల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. పలు గ్రామాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఓదెల మల్లన్న సన్నిధీలో కేటిఆర్ జన్మదిన వేడుకలు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటి రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి డైరెక్టర్లు



బిఆర్ఎస్ నాయకులు కేటిఆర్ జన్మదినం పురస్కరించుకోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేటి రామారావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో తెలంగాణ సిఎం కావాలని చెప్పి ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు, ఆలయ డైరెక్టర్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, ఓదెల గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, బుద్దే పోశెట్టి, డైరెక్టర్లు చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, మద్దెల శ్రీనివాస్, మెరుగు మణికంఠ, కర్ణకంటి అంజిరెడ్డి, రాచర్ల కుమార్, భోగి సదానందం, గడ్డం అజయ్, జీడి శివరాజ్, గడ్డం శ్యామ్, శ్రావణ్, రవి, అరవింద్, కిరణ్, ప్రవీణ్, రవితేజ పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులు బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త**

అర్హులైన వికలాంగులు కన్సిజన్ బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో బుదవారం నర్సంపేట డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వికలాంగుడు బస్‌పాస్‌లను తీసుకోవాలన్నారు. వికలాంగులు కన్సిజన్ బస్‌పాస్ కోసం సదరన్ సర్టిఫికెట్ ఆధార్‌కార్డు రెండు పాస్‌ఫోటోలను తీసుకొని రావాలన్నారు. వికలాంగులు ప్రతి ఒక్కరు ఈ బస్‌పాస్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాణి, బస్‌పాస్ ఇంచార్జి సముద్రాల రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై అదనపు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని రైతుల ఆవేదన

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

ప్రభుత్వం రైతులకు మొదటి ఫేజ్‌లో లక్ష రూపాయల లోపు రుణమాఫీ విషయం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇందులో ప్రభుత్వం రుణమాఫీ అంశం ప్రకటించిన కొన్ని నెలల సమయం తరువాత రైతు



ఖాతాల్లో రుణాన్ని జమ చేయడం వలన అదనంగా బ్యాంకులు వడ్డీ వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాంకాలి కొమురయ్య బుధవారం రోజున మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారమే రుణమాఫీ ఇచ్చి ఉంటే ఈ రోజు అదనంగా రుణమాఫీపై వడ్డీ చెల్లింపు తప్పేదని అంటున్నారు. తీసుకున్న రుణంపై గడుస్తున్న పీరియడ్‌కు బ్యాంకులు అదనంగా వడ్డీలు తీసుకుంటున్నారని, ఖచ్చితంగా అట్టి వడ్డీలు చెల్లించిన తరువాత మాత్రమే రుణమాఫీ అమౌంట్‌ను బ్యాంకులు రైతులకు ఇస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ఇన్ని రోజుల జాప్యం వలన రైతులు అదనంగా వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. మాఫీ అయిన మొత్తాన్ని నేరుగా తీసుకోవటానికి వీలు లేకుండా గడిచిన పీరియడ్ కాలానికి అప్పటి వరకు ఉన్న వడ్డీని చెల్లించిన తరువాత మాత్రమే మాఫీ అమౌంట్ చేతికి వస్తుందని పలువురు రైతులు ప్రభాతవార్తతో అంటున్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలు సాధించాలి

**మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త**

రైతులు పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ సాగు చేసి లక్ష్యాలు సాదించే దిశగా కృషిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై తొర్రూరు డివిజన్‌లోని హరిపిరాల ఆయిల్‌ఫామ్ నర్సరీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. వారి విజయగాథల స్ఫూర్తితో అర్హులైన రైతులను రిజిస్ట్రేషన్ చేసి ఆయిల్‌ఫామ్ సాగు పథకం అమలయ్యే విధంగా చూడాలని కోరారు. పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ సాగుచేస్తూ అంతర పంటలు సాగుచేసి రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, అధికారులు రాకేష్, అనిత, మురళిమోహన్, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

మొదటి పేజి తరువాయి

లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ధరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్లు, ఇమేజింగ్ సెంటర్లు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాల న్నారు. ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులు, లేడి అటెండెన్స్, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్, త్రాగునీరు తదితర సౌకర్యాలు ప్రభుత్వం సూచించిన చెక్‌లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు ఇవ్వా లన్నారు. పట్టణంలో ఉన్న 32స్కానింగ్ సెంటర్లను కమిటీ సభ్యులు తరు చుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగేవిధంగా కళాజాతుల ద్వారా పెయింటింగ్స్, వాల్ పోస్టర్‌లతో ప్రచారం నిర్వహించాలని అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబందిత సిబ్బంది చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు, వైద్యఆరోగ్య, పోలీస్, రెవెన్యూ శాఖలు స్కానింగ్‌సెంటర్లో నిర్వహణపై నిఘా పెట్టి సమ న్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స‌వ్‌టోప్పో, జిల్లా వైద్యాధికారి కళావతిబాయి, ప్రొగ్రాం అధికారి డాక్టర్ బిందు, ఆర్డివోలు నర్సింహారావు, అలివేలు, పోలీస్, న్యాయ, వైద్య సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.